జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 78 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com



**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967




# సెప్టెంబర్‌లో సెగలు!

- చల్లదనం మాయం..వేసవిని తలపిస్తున్న ఉష్ణోగ్రతలు
- సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదు..
- అడపాదడపా వర్షాలు.. 70 శాతం తేమ.. పగలు, రాత్రి ఉక్కపోత
- రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణ పరిస్థితి
- తీవ్రమైన ఎల్‌నినోతో పాటు భౌగోళిక కారణాలు
- శీతాకాలంపైనా ఎల్‌నినో ప్రభావం!

**హైదరాబాద్:** సెప్టెంబర్ సెగలు కక్కుతోంది. సాధారణంగా ఉండాల్సిన చల్లదనం మాయమైంది. వేసవిని తలపించేలా పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3--4 డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా నమోదవుతున్నాయి. తీవ్రమైన ఎల్‌నినో, ఇతర భౌగోళిక పరిస్థితులు రాష్ట్రంపై ప్రభావం చూపిస్తున్నాయి. అడపాదడపా వర్షం.. ఆ వెంటనే తీవ్రమైన ఉక్కపోత. ఇదీ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితి. గాలిలో తేమ శాతం అధికంగా ఉండటంతో పగటి ఉష్ణోగ్రతలు దాదాపు 40 డిగ్రీలను తాకుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, నిర్మల్ వంటి జిల్లాల్లో వాతావరణం అత్యంత విచిత్రంగా మారింది

**తేమ ఎక్కువ..మేఘాలు నిల్**

ఎల్‌నినో ప్రభావం వల్ల నైరుతి రుతుపవనాలు బలహీనపడటం, మేఘాలు లేకపోవడంతో ఆగస్టు, సెప్టెంబర్ తొలిభాగంలో సుదీర్ఘ పొడి వాతావరణం ఏర్పడింది. ఆకాశం నిర్మలంగా ఉండటం వల్ల పగటిపూట సౌర వికిరణం (సోలార్ రేడియేషన్) నేరుగా భూమిని తాకుతోంది, తద్వారా పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ నుంచి 37 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతూ కొన్ని ప్రాంతాల్లో 40 డిగ్రీలకు కూడా చేరువవుతున్నాయి. తీవ్రమైన ఉక్కపోత (హై హ్యుమిడిటీ ట్రాప్) కొనసాగుతోంది. తెలంగాణ మీదుగా వీస్తున్న గాలుల్లో తేమ శాతం 70 శాతానికి పైగా ఉంటోంది. గాలిలో తేమ ఎక్కువగా ఉండి, మేఘాలు లేనప్పుడు భూమి విడుదల చేసే వేడి అంతరిక్షంలోకి వెళ్లకుండా వాతావరణంలోనే బందీ అవుతోంది. దీనివల్ల రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. ప్రస్తుతం రాత్రి వేళల్లో 20--22 డిగ్రీల సెల్సియస్ ఉండాల్సిన ఉష్ణోగ్రతలు, 24--27 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి.

**ముఖ్యమైన కారణాలు...**

పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడాన్ని ఎల్‌నినో అంటారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) నివేదికల ప్రకారం.. ప్రస్తుతం భూమధ్యరేఖ పసిఫిక్ ప్రాంతంలో మధ్యస్థ నుండి తీవ్రమైన ఎల్‌నినో పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఎల్‌నినో తీవ్రత వల్ల భారత ఉప ఖండంపై రుతుపవన ద్రోణి బలహీనపడింది. ఫలితంగా, బంగాళాఖాతంలో ఏర్పడాల్సిన అల్పపీడనాల సంఖ్య తగ్గింది. దీనివల్ల తెలంగాణకు అందాల్సిన స్థిరమైన వర్షాలు ఆగిపోయాయి. ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో ఆగస్టు మాసంలో సాధారణం కంటే దాదాపు 38--64% తక్కువ వర్షపాతం నమోదైంది. సెప్టెంబర్ 17 నాటికి కూడా రాష్ట్రంలో సగటు వర్షపాత లోటు తీవ్రంగా కొనసాగుతోంది వాతావరణ విచ్ఛిన్నత (ఫ్రాంగ్‌మ్యాంటెడ్ మాన్‌సూన్)..ఎల్‌నినో ప్రభావం వల్ల రుతుపవన వాతావరణం దెబ్బతింది. నిరంతరంగా కురిసే ముసురు వానలకు బదులుగా, సుదీర్ఘమైన కరవు పరిస్థితులు (డ్రై స్పెల్), ఆకస్మికంగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసే విచిత్ర వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి నగరాల్లో కాంక్రీట్ కట్టడాలు, రోడ్లు పగటి వేడిని పీల్చుకుని రాత్రి వేళల్లో ఆ వేడిని వాతావరణంలోకి విడుదల చేయడం వల్ల రాత్రిపూట కూడా విపరీతమైన ఉక్కపోత ఉంటోంది.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- కవ్వ గూడ గ్రామంలో 3.30 కోట్ల నిధులతో ఇంద్రనగర్ దొడ్డి నుండి కవ్వగూడ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

## మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాలు, ప్రజాస్వామ్య ఆకాంక్షలను స్మరించుకుంటూ ప్రజా పాలన దినోత్సవంను మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం తార్నాకలోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి దేశభక్తి, ప్రజాసేవ స్ఫూర్తిని చాటుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల హామీలను వెంటనే అమలు చేయాలి




**అల్వాల్, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్ దీక్షా శిబిరం వద్ద గురువారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులకు ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**కవ్వ గూడ గ్రామంలో 3.30 కోట్ల నిధులతో ఇంద్రనగర్ దొడ్డి నుండి కవ్వగూడ వరకు డబుల్ రోడ్డు నిర్మాణా పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కవ్వ గూడ గ్రామంలో నూతనంగా 3.30 కోట్ల నిధులతో ఇంద్రనగర్ దొడ్డి నుండి కవ్వగూడా వరకు నిర్మించబోయే డబల్ రోడ్డు పనులకు కవ్వగూడ గ్రామ సర్పంచ్ కుక్కల ఇందిరమ్మ తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు. ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడం వల్ల రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే కొంతమంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రభుత్వంపై నిందలు వేయడం జరుగుతుందన్నారు. కానీ వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణించేందుకు సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రతి పేదవాడికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంకా గ్రామాల్లో మిగిలి ఉన్న పనులు అన్నింటిని అంచలంచలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్,మాజీ జడ్పిటిసి నీరటి తన్వీరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, సర్పంచులు ఎలుగని ప్రభాకర్ గౌడ్, మల్చలం లక్ష్మీ లింగం,మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, నాయకులు గణేష్ గుప్తా,నీరటీ రాజు, కుక్కల బాలు ముదిరాజ్,కవ్వగూడ గ్రామ ఉపసర్పంచ్ సత్తయ్య ముదిరాజ్, వార్డు సభ్యులు యాదమ్మ, హరిప్రసాద్, మహేష్ గౌడ్, సుజాత, సరిత సురేష్, జంగయ్య, హంస శ్రీశైలం,రోడ్ల సిద్ధు,అరుణ్, మండలంలోని మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఘనంగా యువ నేత మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత,మండల పార్టీ అధ్యక్షుడు మెండే కృష్ణయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు, అభిమానులు**

**అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రేడ్లు,పండ్లు పంపిణీ**

**హాజరైన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**




**కొత్తూరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** యువ నేత మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ జన్మదిన పురస్కరించుకొని కొత్తూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భావగద్గీత మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్యదేవేందర్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ అభిమాన నాయకుడు ఆయురారోగ్యాలతో ఉండి ఎమ్మెల్యే కావాలని వారు ఆకాంక్షించారు.మంచి మనస్సున్న నేత రవీందర్ యాదవ్ అని అని,ఎంతోమంది పేదల పక్షాన నిలిచి సేవ చేశారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రేడ్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి,మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,చంద్రకళ రాజేందర్ గౌడ్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య,మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడల శ్రీశైలం,బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగ గళ్ళ శివకుమార్,నాయకులు గోపాల్ నాయక్,కర్రోళ్ల లక్ష్మయ్య,గోవింద్ రెడ్డి,బండి కృష్ణ, ప్రభాకర్ రెడ్డి,రషీద్ ఖాన్,పీర్లగూడెం శ్రీశైలం గౌడ్,గోపి నాయక్,సతీష్ గుప్తా,శ్యామసుందర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, జంగయ్య యాదవ్, కుమార్, రవి, సభవత్ రవి,లక్ష్మణ్,రమేష్,శ్రీను చారి, యాదయ్య,రవి,శేఖర్,కొమ్ము రవి,మొకిత్,కొమ్ము జంగయ్య, బిక్షపతి,వెంకటేష్,సిటీ కేబుల్ వెంకటేష్,రవి నాయక్,గొడుగు రవి,అమడ పురం నరసింహా గౌడ్,పి శ్రీనివాస్ గౌడ్, నరసింహ గౌడ్,జంగ గళ్ళ ప్రవీణ్,కోస్గి యాదయ్య,భాస్కర్ గౌడ్, బండి శ్రావణ్,ప్రకాష్,గోవర్ధన్ గుప్తా,శ్రీరాముల యాదవ్, పట్నం చంద్రయ్య,మాధవ రెడ్డి,సాకలి సుధాకర్,వసుప్పుల శేఖర్, డీసీఎం బాలు,శ్రీధర్, నరసింహారెడ్డి,పి శంకరయ్య గౌడ్,గడ్డం రమేష్,ఆనంద్ గౌడ్, ఆంజనేయులు,మురళి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో ఏసీబీ కలకలం!

**సీఐ ఆంజనేయులు ఏసీబీ ట్రాప్‌లో హాట్‌టాపిక్,పోలీస్‌స్టేషన్ ఎదుట పటాకులు కాల్చిన కొందరు,**

**స్థానికంగా తీవ్ర చర్చ.**

**కీసర,సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి** కీసర పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ బెయిల్ మంజూరు చేయడంతో పాటు కేసులో ఫిర్యాదుదారు,అతని స్నేహితుడిని వేధించకుండా ఉండేందుకు రూ.5 లక్షలు లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఇద్దరు పోలీసు అధికారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.సెప్టెంబర్ 16న రాత్రి 11.25 గంటల సమయంలో ఏసీబీ సిటీ రేంజ్-1 అధికారులు ఈ దాడి నిర్వహించారు.కీసర సీఐ అర్కపల్లి అంజనేయులు (ఏ-1) సూచనల మేరకు ఎస్ఐ ద్యాప జ్ఞానేందర్ రెడ్డి (ఏ-2) లంచం స్వీకరించినట్లు ఏసీబీ తెలిపింది. ఏ-2 వద్ద నుంచి రూ.5 లక్షల లంచం సొమ్మును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు తమ అధికారిక విధులను అక్రమంగా, నిజాయితీకి విరుద్ధంగా నిర్వహించి అనుచిత ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించినట్లు ఏసీబీ పేర్కొంది. ఇద్దరినీ నాంపల్లిలోని ఎస్‌పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి న్యాయ రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది. ఫిర్యాదు దారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా ఏసీబీ వెల్లడించలేదు. ఇది ఇలా ఉండగా ఏసీబీ అధికారులు నిర్వహించిన ట్రాప్‌లో సీఐ ఆంజనేయులు పట్టుబడ్డారన్న సమాచారంతో కీసరలో ఒక్కసారిగా కలకలం రేగింది.ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర చర్చ సాగుతోంది. ఏసీబీ చర్యల విషయం వెలుగులోకి వచ్చిన అనంతరం కీసర పోలీస్‌స్టేషన్ ఎదుట కొందరు పటాకులు కాల్చి సంబరాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.సీఐ ఏసీబీకి పట్టుబడ్డారన్న వార్తపై వారు ఆనందం వ్యక్తం చేసినట్లు సమాచారం.గతంలో పోలీసుల వ్యవహారశైలిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కొందరు స్థానికులు, బాధితులు కూడా తాజా పరిణామంపై స్పందించినట్లు తెలుస్తోంది.ఇక కీసరకు ధైర్యం వచ్చింది అంటూ కొందరు వ్యాఖ్యానించినట్లు సమాచారం.మరోవైపు ఏసీబీ ట్రాప్‌కు సంబంధించిన పూర్తి వివరాలు,సీఐపై ఉన్న ఆరోపణలు,కేసు నమోదు తదితర అంశాలపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ వ్యవహారంలో మరెవరైనా పాత్ర ఉందా అనే అంశంపైనా స్పష్టత రావాల్సి ఉంది. పోలీస్‌స్టేషన్ ఎదుట పటాకులు కాల్చిన ఘటనపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది కూడా ఆసక్తికరంగా మారింది.ఏసీబీ చర్యల అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై ఉన్నతాధికారుల స్పందన కోసం స్థానికులు ఎదురుచూసినట్టు సమాచారం.




# భూమి.. భుక్తి.. విముక్తి.. అదే స్ఫూర్తి!

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం**

**ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్**

**చేవెళ్ల, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** భూమి, భుక్తి, పేదల విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నేటి తరం తెలుసుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం--వాస్తవాలు, వక్రీకరణలు' అంశంపై కళాశాల విద్యార్థులకు గురువారం సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కర్ మాట్లాడుతూ.. నిజాం, రజాకార్లు, దేశ్‌ముఖ్‌లు, పటేల్--పట్వారీల అణచివేతకు వ్యతిరేకంగా రైతాంగం పోరాటం చేసిందన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని, 3 వేల గ్రామాలకు విముక్తి కల్పించి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచినట్లు తెలిపారు. ఈ పోరాట ప్రభావంతో భూ సంస్కరణలు, జాగీర్దారీ రద్దు, ల్యాండ్ సీలింగ్ వంటి అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయని చెప్పారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తిప్పి కొట్టి వాస్తవాలను విద్యార్థులకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు అల్లి దేవేందర్, చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, మండల కార్యదర్శి చందు, మొయినాబాద్ మండల ఉపాధ్యక్షుడు విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# నాటి పోరాట స్ఫూర్తి.. నేటి తరానికి ఆదర్శం!

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్**

**ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం**



**చేవెళ్ల, సెప్టెంబర్17(ప్రజా జ్యోతి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల బస్టాండ్ ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ.. నిజాం పాలనలో ప్రజలపై జరిగిన అణచివేత, రజాకార్ల అకృత్యాలను వివరించారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. ప్రజల స్వేచ్ఛ కోసం జరిగిన పోరాటం అనంతరం భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13న 'ఆపరేషన్ పోలో' చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు. విమోచన దినోత్సవం స్ఫూర్తిని నేటి యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి శ్రీకాంత్, హారిక, లోకేష్, హరికృష్ణ, చరణ్, అవినాష్, రాఘవేందర్, శ్రీశాంత్, అక్షయ, సింధు, పద్మజ, శివశ్రీ, అక్షిత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈల గ్రీనింగ్‌కు క్లీన్టెక్ స్వీకరణపై సీఐఐ సదస్సు



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** నగరంలో సీఐఐ నిర్వహించిన 25వ ఎనర్జీ ఎఫిషియెన్స్ సమ్మిట్-2026లో భాగంగా హెచ్ఐసీసీలో ఎంఎస్ఎంఈల గ్రీనింగ్‌పై ప్రత్యేక కార్యక్రమం జరిగిందని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రీనింగ్ మార్కెట్‌ప్లేస్ పోర్టల్‌ను పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ డి.శ్రీనివాస్ నాయక్ తోకలసి జాయింట్ డైరెక్టర్ మధుకర్ బాబు, సమ్మిట్ చైర్మన్ తేజ్‌ప్రీత్ సింగ్ చోప్రా, రిచ్ డైరెక్టర్ శ్రీనివాస్ చెర్లా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. సాంకేతికత, భాగస్వామ్యాలతో ఎంఎస్ఎంఈల శక్తి సామర్థ్యం, ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంచాల్సిన అవసరాన్ని ముఖ్య అతిధులు వివరించారని తెలిపారు. రాంప్ కింద రిచ్, సిఐఐ సాంకేతిక భాగస్వామ్యంతో తెలంగాణలో సుమారు 2వేల ఎంఎస్ఎంఈలకు ఆర్ఈసీపీ అంచనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఎంఎస్ఎంఈల గ్రీనింగ్‌కు క్లీన్‌టెక్ కీలకం



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** భారతదేశాన్ని నెట్-జీరో ఆర్థిక వ్యవస్థ వైపు తీసుకెళ్లేందుకు ఎనర్జీ ఎఫిషియెన్సీ, విద్యుదీకరణ, క్లీన్‌టెక్, డిజిటల్ పరిష్కారాలపై హైదరాబాద్‌లో జరిగిన సిఐఐ 25వ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026లో చర్చించారు. పరిశ్రమలు విద్యుదీకరణ, ప్రాసెస్ మెరుగుదల, వ్యర్థ ఉష్ణ పునరుద్ధరణ, ఏఐ, ఎల్ఓటీ, డిజిటలైజేషన్ రంగాల్లో రూ.3,590 కోట్ల పెట్టుబడులకు కట్టుబడ్డాయి. బిఈఈ డైరెక్టర్ జనరల్ కృష్ణ చంద్ర పాణిగ్రాహి ఎనర్జీ ఎఫిషియెన్సీ, విద్యుదీకరణ కీలకమని పేర్కొనగా, సిఐఐ సమ్మిట్ చైర్మన్, బిఎల్పీ-ఇండస్ట్రీ ఏఐ వ్యవస్థాపకుడు, సీఈఓ తేజ్‌ప్రీత్ సింగ్ చోప్రా ఎంఎస్ఎంఈలకు ఏఐ, డిజిటల్ టెక్నాలజీలతో శక్తి సామర్థ్యాన్ని పెంచవచ్చన్నారు. సిఐఐ గోద్రెజ్ జీబీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి.కిరణ్ అనంత్ గత మూడేళ్లలో 720 పరిశ్రమలు రూ.5,700 కోట్ల పెట్టుబడులతో రూ.7,100 కోట్లకు పైగా పొదుపు సాధించాయని తెలిపారు. సమ్మిట్‌లో సిఐఐ-బీఈఈ సంయుక్తంగా 'ఇండియన్ హీట్ పంప్ అట్లాస్'ను ఆవిష్కరించారు.

# ఏఐతో మానవ మేధస్సు కలయికే భవిష్యత్ నాయకత్వం



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** సీఐఐ ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్(ఐడబ్ల్యుఎన్) తెలంగాణ 12వ లీడర్‌షిప్ కాంక్లేవ్ 'పవర్ ఆఫ్ ఏఐ : ఓన్ యువర్ ఐ'ను హైదరాబాద్‌లో నిర్వహించింది. తెలంగాణ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కార్యదర్శి హరిచందన దాసరి, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ ఎం.గౌతమ్ రెడ్డి, సైయంట్ వ్యవస్థాపక ఛైర్మన్, బోర్డు సభ్యుడు డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి ప్రసంగించారు. మహిళల శ్రామిక భాగస్వామ్యం, సమ్మిళిత వృద్ధి, ఏఐతో కొత్త నైపుణ్యాల అవసరాన్ని వక్తలు వివరించారు. ఏఐని మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయంగా కాకుండా దానికి బలాన్నిచ్చే సాధనంగా వినియోగించాలని డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి అన్నారు. ఐడబ్ల్యుఎన్ తెలంగాణ ఛైర్‌వుమన్ సోనియా శ్రీకాంత్ స్వాగతం పలుకగా, వైస్ ఛైర్‌వుమన్ తనుజ అబ్బూరి కృతజ్ఞతలు తెలిపారు.

# కాటేదాన్ లో ఘనంగా శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ శాంతినగర్ లోని శ్రీవిరాట్ విశ్వకర్మ దేవాలయంలో శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం గురువారం ఎంతో వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విశ్వకర్మయజ్ఞం,ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలు సమాజంలో ఐక్యత,సాంప్రదాయం,భక్తి విలువలను చాటిచెప్పే వేడుకలని పేర్కొన్నారు. విశ్వకర్మను సృష్టికర్తగా,శిల్పకళలకు అధిపతిగా ఆరాధించే సంప్రదాయం ఎంతో ప్రాచీనమైందని,అలాంటి ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. విశ్వకర్మ చూపిన భక్తిమార్గంలో ప్రతీ ఒక్కరు నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వృత్తిదారుల సేవలను స్మరించుకోవడం,వారి నైపుణ్యాన్ని ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, మైలార్దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి, నాయకులు రాము యాదవ్,రాఘవేందర్ యాదవ్, అశోక్,కాటేదాన్ శాంతినగర్ శ్రీవిరాట్ విశ్వకర్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు వెంకటస్వామిచారి,ప్రధాన కార్యదర్శి వైనోజు మహేష్ చారి,సభ్యులు పులిగిల్ల రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి దొరికిన కీసర సీఐ, ఎస్సై

**మేడ్చల్** బుధవారం రాత్రి కీసర చెరువు దగ్గర ఛేజింగ్ జరిగింది. ఎస్సై పరుగులు తీస్తుండగా ఏసీబీ టీం వెంటపడింది. సినీమా ఫక్కిలో సీన్ జరిగింది. ఎమైయిందో అంటు స్థానికులు ఆశ్చర్యపోయారు కీసర ఎస్ఐ, సీఐ . ఐదు లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. రేషన్ బియ్యం కేసులో బెయిల్ కోసం నిందితుల నుండి 10 లక్షలు కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. కీసర చెరువు వద్ద కారులో 5 లక్షలు లంచం తీసుకుంటుండగా వచ్చిన ఏసీబీ అధికారులను చూసి ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పరుగులు తీసాడు. ఏసీబీ ఛేజింగ్ చేసి పట్టుకుంది. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సీఐ అంజనేయులు ముప్పు తిప్పలు పెట్టారు. రేషన్ బియ్యం కేసులో నిందితుల నుండి గత కొంతకాలంగా లంచం డిమాండ్ చేసి నిందితులతో ఇన్స్పెక్టర్ అంజనేయులు పని చేయించుకుంటున్నాడు. కొన్ని రోజులుగా బిర్యానీలు, కూల్డ్రింక్స్ తీసుకురావాలని సీఐ వేధింపులకు గురిచేయడంతో బాధితులు వేధింపులు తట్టుకోలేక ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. చిరవకు సర చెరువు వద్ద నిమజ్జనం డ్యూటీలో వున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది.

## 11 రూపాయిల ఐవీసెట్ 235

**ముంబై :** రూ. 11 విలువైన ఐవీ సెట్‌ను రూ. 325కి విక్రయిస్తూ దాదాపు 2,800 శాతానికి పైగా లాభం దండుకోవడం.. రూ. 6.75ల సిరంజిలను రూ. 57.20కి విక్రయిస్తూ 747 శాతం మార్జిన్ వేయడం.. రూ. 40 విలువైన నెబ్యులైజర్ మాస్క్‌ను ఏకంగా రూ. 715కి విక్రయించడం.. ఇవన్నీ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని 'ప్రైస్ మోనిటరింగ్ రీసోర్స్ యూనిట్' (నిర్వహించిన మార్కెట్ సర్వేలో వెలుగుచూసినగ్ర్భాంతికర విషయాలు. ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి వైద్య పరికరాలు, కన్స్యూమబుల్స్ పేరిట ఏ స్థాయిలో లాభార్జన జరుగుతుందో ఈ నివేదిక స్పష్టం చేసింది.: హర్యానాకు చెందిన మెడిప్లస్ సంస్థ తయారు చేసిన 'మెడిఫ్యూజన్ ఐవీ సెట్' కొనుగోలు ధర రూ. 11.05 కాగా, దానికి ఓఖీఖ రూ. 325గా ముద్రించి ఏకంగా 2,841 శాతం మార్జిన్ దండుకుంటున్నారు లైఫ్‌లాంగ్ మెడిటెక్ సంస్థ తయారు చేసిన 10 ఎశ్రీ సిరంజీ కొనుగోలు ధర రూ. 6.75 కాగా, దాన్ని రోగులకు రూ. 57.20కి విక్రయిస్తున్నారు. కెన్యులా, మాస్క్‌లు: రూ. 22.50 విలువైన ఐవీ కెన్యులాను రూ. 424కి, అలాగే రూ. 45 విలువైన నెబ్యులైజర్ మాస్క్ కిట్‌ను రూ. 652కి విక్రయిస్తున్నారు. ఇతర పరికరాలు: విన్‌జో హెల్త్‌కేర్, రోమ్‌సన్, రిబ్బెల్ వంటి సంస్థలు తయారు చేసే కథేటర్లు, నీడిల్స్ కొనుగోలు ధర కంటే 10 నుంచి 19 రెట్లు ఎక్కువ ధరకు అమ్ముడుపోతున్నాయి. ఈ అడ్డగోలు దోపిడీని మహారాష్ట్ర ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే తీవ్రంగా ఖండించారు. తయారీదారులు తమ ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్ ఖర్చులు, లాభాలను కలిపిన తర్వాతే ప్రాథమిక కొనుగోలు ధర నిర్ణయమవుతుందని, దానిపై మళ్ల ఇన్ని రెట్లు ధరలు పెంచడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆసుపత్రి అత్యవసర చికిత్సలో ఉండే రోగులకు ఈ పరికరాల ధరలపై బేరమాడే అవకాశం ఉండదని, అందుకే డ్రగ్స్ ఆర్డర్ (ఆఖఊ) 2013 పరిధిలోకి ఈ మెడికల్ పరికరాలను తీసుకొచ్చి ధరలపై పరిమితి విధించాలని కోరుతూ కేంద్ర విలేఖర రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శికి ఆయన లేఖ రాశారు. విధానపరమైన చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రజలపై పడుతున్న ఈ తీవ్రమైన ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

## పీచే మూడ్ లో రెబల్ గులాబీలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల అంశం హాట్ టాపిక్ గా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ అధిష్టానానికి సొంత కేడర్ నుంచే తీవ్రమైన వ్యతిరేకత ఎదురవుతోంది. గతంలో పార్టీ మారిన కొందరు ఎమ్మెల్యేలు తిరిగి గులాబీ గూటికి చేరుకునేందుకు ప్రయత్నిస్తుండగా, క్షేత్రస్థాయిలో ఉండే స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారి రాకను బలంగా అడ్డుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తమను వదిలి వెళ్లిన నాయకులకు మళ్లీ రెడ్ కార్పెట్ వేయడంపై కేడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు ఎమ్మెల్యేలకు అక్కడ పరిస్థితులు సరిపడకపోవడంతో, వారు మళ్లీ బీఆర్ఎస్ అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జూలై 2024లో కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, ఇటీవల కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశానికి హాజరై అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతేకాకుండా

# మియాపూర్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

పతాక ఆవిష్కరణలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతమ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** మియాపూర్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ జి.శ్రీనివాస్ ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను మరువద్దు.. పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి




**మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర, అమరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత విద్యార్థులు, యువతపై ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు బండారు రవికుమార్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మేడ్చల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. నైజాం, రజాకార్ల అరాచకాలు, భూస్వాముల వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని వక్రీకరించకుండా చరిత్రను కాపాడుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు సత్యం మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి స్ఫూర్తితో ప్రజల హక్కుల కోసం పోరాడాలని అన్నారు. ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల పరిరక్షణకు విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం. నరేష్, జిల్లా కార్యదర్శి కార్తీక్, అధ్యక్షుడు అవినాష్, డివైఎఫ్ఐ నాయకులు బాలకిరణ్, అరుణ్, శ్యామ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయి, నాయకులు వినయ్, ప్రేమ్, జి.ఎం.పి.ఎస్ జిల్లా కార్యదర్శి కొమురయ్య, సిఐటియు నాయకులు నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వీరుల త్యాగాలను స్మరించుకుందాం చరిత్రను గౌరవిద్దాం

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

పెంజర్లలో జాతీయ జెండా ఎగరేసిన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్



**కొత్తూరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** వీరుల త్యాగాలను స్మరించుకుందాం చరిత్రను గౌరవిద్దామని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత,నిజాం పాలన రజాకార్ల అరాచకాలను ఎదుర్కొని ప్రజల స్వేచ్ఛ కోసం ఎంతోమంది పోరాటం చేసి తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోకూడదు అని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ,పంచాయతీ కార్యదర్శి గౌస్,ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి,మంద మాధవి,కే వేదంతా చారి,ఆర్ రాములు,కె మైబూజి,అర్బాస్,హెచ్ఎం రఘుపతి రెడ్డి,అంగన్వాడి టీచర్స్ కే జ్యోతి ఇంద్రమ్మ,ఆశ వర్కర్ కోళ్ల లక్ష్మి,దేశాల జైపాల్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి అయాన్ష్‌కు ఎమ్మెల్యే మల్రి ప్రత్యేక ఆశీర్వాదం



**అల్వాల్, సెప్టెంబర్ 17: ప్రజా జ్యోతి** మచ్చబొల్లారం అంబేద్కర్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అబ్బగోని భాస్కర్ గౌడ్ కుమారుడు అయాన్ష్ గౌడ్ నాలుగో పుట్టినరోజు సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయాన్ష్ గౌడ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం అయాన్ష్ గౌడ్‌తో కలిసి కేక్ కట్ చేసి, స్వయంగా కేక్ తినిపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, పవన్, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్ గౌడ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన చరిత్రను స్మరించుకున్న బీజేపీ శ్రేణులు



**మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** గుండ్లపోచంపల్లి డివిజన్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్‌రెడ్డి హాజరై జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న నైజాం నిరంకుశ పాలన, రాజాకార్ల అరాచకాల నుంచి తెలంగాణ విముక్తి పొంది భారతదేశంలో అంతర్భాగమైన చారిత్రక దినమని అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ధైర్యసాహసాలు, ఆపరేషన్ పోలోతో తెలంగాణకు స్వేచ్ఛ లభించిందని గుర్తుచేశారు. నాడు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షోయబుల్లా ఖాన్, కొమురం భీమ్‌తో పాటు వేలాది మంది అమరవీరుల త్యాగాలను స్మరించుకుని నివాళులు అర్పించారు. వారి పోరాట స్ఫూర్తితో సమైక్యతతో దేశాభివృద్ధి, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాక్స్ మాజీ చైర్మన్ జైతువాల కిషన్, ప్రధాన కార్యదర్శి చింతలపూడి రామారావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టికాడి నవనీత, బీజేపీ నాయకులు చెంచాల సురేష్ ముదిరాజ్, సుంకు నవీన్, ప్రవీణ్ గౌడ్, వడ్డే నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి దేశ సమైక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ మలేపుల నరసయ్య మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో కీలక ఘట్టమని, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైందన్నారు. స్వేచ్ఛ, హక్కులు, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన వారి త్యాగాలను నేటి తరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం 2024 నుంచి సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది నాగవేణి, పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# విమోచన దినోత్సవాన జాతీయ జెండా ఆవిష్కరణ



**మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక సందర్భాన్ని స్మరించుకుంటూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి లవంగ శ్రీకాంత్, బీజేవైఎం అధ్యక్షుడు రాగం అర్జున్, సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్‌రెడ్డి, డీ.వీ.మోహన్‌రావు, చెరువుకొమ్ము శ్రీనివాస్‌గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, ఉపాధ్యక్షుడు మైసరి రాజు వంజరి, కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, నాయకులు వంశీరెడ్డి, గోపు నాగరాజు, మహిళా నాయకురాలు జంగం అనిత తదితరులు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవాన జాతీయ జెండా ఆవిష్కరణ



**మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక సందర్భాన్ని స్మరించుకుంటూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి లవంగ శ్రీకాంత్, బీజేవైఎం అధ్యక్షుడు రాగం అర్జున్, సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్‌రెడ్డి, డీ.వీ.మోహన్‌రావు, చెరువుకొమ్ము శ్రీనివాస్‌గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, ఉపాధ్యక్షుడు మైసరి రాజు వంజరి, కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, నాయకులు వంశీరెడ్డి, గోపు నాగరాజు, మహిళా నాయకురాలు జంగం అనిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలను వెంటనే అమలు చేయాలి

**హామీల అమలులో జాప్యం చేస్తే అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**అల్వాల్, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్ దీక్షా శిబిరం వద్ద గురువారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులకు ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా సరైన న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధి, ఆస్తులు కోల్పోయి, కుటుంబాలను సైతం ఇబ్బందులకు గురిచేసుకున్న వారు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. నాటి ఉద్యమకారుల కష్టాలు, ఆకలి బాధలను ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి, వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.వయసుతో సంబంధం లేకుండా తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొని అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు వారి తరఫున తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో కాలయాపన చేస్తూ ఉద్యమకారులను నిరాశకు గురిచేయవద్దని సూచించారు. ప్రభుత్వం వద్ద వందల ఎకరాల భూమి ఉన్నప్పటికీ పొంతన లేని కారణాలతో హామీలను దాటవేయడం సరికాదన్నారు.ఉద్యమకారుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగిన సమయంలో అల్వాల్ ప్రజలు తమ ఉద్యమ సత్తాను కళ్లకు కట్టినట్లు చూపించారని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం నోటితో ఒకటి చెబుతూ, ఆచరణలో మరోలా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఉద్యమ




సమయంలో కేసులు నమోదైన వారినే ఉద్యమకారులుగా పరిగణిస్తామన్న ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో పోలీసుల వద్ద నమోదైన సమాచారం, ఇతర అధికారిక రికార్డులను సేకరించి అర్హులైన ఉద్యమకారులను గుర్తించి, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, డోలి సుధీర్, అనిల్, సంతోష్, రషీద్, వీరస్వామి, మల్లేష్, నిర్మల్ జేఏసీ చైర్మన్ సామ కిరణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర్, దొమ్మాటి కిరణ్, కీర్తి శ్రీనివాస్, ముత్యాలు, నర్సింహా, రామయ్య, గణేష్ తదితరులు

# మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, ఐఏఎస్**

**ఉప్పల్, సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రజా పోరాటం, త్యాగాలు, ప్రజాస్వామ్య ఆకాంక్షలను స్మరించుకుంటూ ప్రజా పాలన దినోత్సవాన్ని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం తార్నాకలోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, ఐఏఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి దేశభక్తి, ప్రజాసేవ స్ఫూర్తిని చాటుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, సమానత్వం, అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి ప్రజాస్వామ్య విలువల ను పరిరక్షిస్తూ ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతా యుతమైన, సమర్థవంతమైన పాలన అందించడం ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయి లో తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారాలు అందించడం, పౌరులకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగు పరచడం, పరిశుభ్రత, ప్రజారోగ్యం, రహదారులు, పారిశుద్ధ్యం తదితర పౌర సేవలను మరింత సమర్థ వంతంగా అందించడం ద్వారా ప్రజా పాలన స్ఫూర్తిని ఆచరణలో చూపాలని అధికారులకు సూచించారు. ప్రజా సంక్షేమం, ప్రజాసేవనే ప్రధాన లక్ష్యంగా చేసుకుని ప్రతి అధికారి,సిబ్బంది అంకిత భావం తో విధులు నిర్వహించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ప్రజలతో నిరంతరం అనుసంధానమై, వారి అవసరాలను గుర్తించి, సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించడం ద్వారా ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (హెల్త్ & శానిటేషన్) సి.ఎన్. రఘు ప్రసాద్, అదనపు కమిషనర్ (అడ్మినిస్ట్రేషన్) కె.వేణుగోపాల్ చీఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, చీఫ్ సిటీ ప్లానర్,ప్రదీప్ కుమార్, చీఫ్ ఇంజినీర్ బి.ఎల్. శ్రీనివాస్ రావు, అదనపు చీఫ్ సిటీ ప్లానర్, రంజిత్, విజిలెన్స్



విభాగం హెడ్ అమృత్ రెడ్డి తో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రజాసేవ, ప్రజా సంక్షేమం మరియు బాధ్యతాయుతమైన పాలన పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు."ప్రజా పాలన –ప్రజల భాగస్వామ్యం – సమగ్ర అభివృద్ధి"అనే స్ఫూర్తి తో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, నాణ్యమైన పౌర సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తుందని అధికారులు తెలిపారు.

# 22/ నిషేధిత జాబితా నుంచి కాలనీల స్థలాలను తొలగించాలని

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వినతి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి )** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పద్మానగర్, మారుతినగర్ కాలనీలకు చెందిన ఇళ్ల స్థలాలను 22ఏ (ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చిన విషయాన్ని పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు జిల్లా కలెక్టర్ మనో చౌదరి కలెక్టరేట్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. 22ఏ జాబితాలో చేర్చిన పద్మానగర్, మారుతినగర్ కాలనీల స్థలాలను పరిశీలించి, న్యాయపరంగా అర్హమైన స్థలాలను నిషేధిత జాబితా నుంచి తొలగించి కాలనీవాసులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో 22ఏ జాబితాలో చేర్చిన భూముల వివరాలను కూడా పరిశీలించి, అర్హత ఉన్న భూములను జాబితా నుంచి తొలగించాలని కోరారు, అదేవిధంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అన్ని అనుమతులు అన్ని రకాల ఆధారాలు ఉన్నప్పటికీ కాలనీ వాసుల ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితాలో పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని విమర్శించారు, నిన్న ముఖ్యమంత్రి సైతం అసెంబ్లీలో సానుకూలంగా ప్రకటన చూసి న్యాయమైన స్థలాలను వాటి జాబితా నుండి తొలగించేందుకు కృషి



చేస్తామని చెప్పడంతో వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై కలెక్టర్ మనో చౌదరి సానుకూలంగా స్పందించి, సంబంధిత ఆర్డీవో మరియు ఎమ్మార్వో అధికారులకు ఆ స్థలాల వివరాలను పరిశీలించి అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అనంతరం తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ మరియు జిల్లా కలెక్టర్ మనో చౌదరి కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియపరిచారు.. ఈ కార్యక్రమంలో పద్మానగర్, మారుతినగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీవాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.!

**జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు**

**ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్‌తో పాటు కలెక్టర్, అధికారులు హాజరు**

**సాయుధ పోరాట యోధులకు ఘన నివాళులు.. అమరవీరుల కుటుంబాలకు సన్మానం**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:**సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో అధికారికంగా అంతర్భాగమైన చారిత్రక సందర్భాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకలకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్ ఎమ్మెల్యేలు, మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాకు వందనం చేశారు.

పోరాట యోధులకు ఘన నివాళులు..తెలంగాణ చరిత్రలో కీలకమైన సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమకారులు, యోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. వారి పోరాటం, త్యాగాల గురించి కార్యక్రమంలో ప్రస్తావించారు.అమరవీరుల కుటుంబాలకు సన్మానం.. వేడుకల్లో భాగంగా సాయుధ పోరాటం, ఉద్యమాలతో సంబంధం ఉన్న పలువురు అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. వారికి జ్ఞాపికలు, శాలువాలతో గౌరవం తెలిపారు. చారిత్రక పోరాటాల్లో తమ కుటుంబ సభ్యులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ పలువురు కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య విలువలు, ప్రజాపాలన ప్రాధాన్యతను గుర్తుచేశారు. చారిత్రక ఘట్టాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గణనాథుని కి ఘనంగా పూజలు

**మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

ఉప్పల్,సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి :ఉప్పల్ చిలకనగర్ డివిజన్లోని పలు వినాయక మండపాలల్లో వినాయకుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం వారుమాట్లాడుతూ గణనాథుని నవరాత్రి మహోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని వినాయకుడి మండపాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అలంకరణ లైటింగ్ లు ప్రజలను ఎంతో ఆకట్టుకుంటున్నాయని తెలుపుతూ, బస్తీలలో కాలనీలలో ప్రజలు ఈ నవరాత్రి ఉత్సవాలలో ఎంతో ఆనందంగా పాల్గొంటున్నారని పిల్లాపాప లతో ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో నిత్య జీవన శైలిలో ఎంతో బిజీ బిజీగా ఉండే వాతావరణం నుండి ఈ నవరాత్రి ఉత్సవాలలో కాలనీలో బస్తీల్లో కుటుంబాలన్నీ ఒక్క దగ్గరికి చేరి ఎంతో ఆనంద ఉత్సవాలతో గడుపు తున్నారని అన్నారు. ఈ వినాయక మండపాలు కుటుంబాల మధ్య ఆప్యాయత పెరగడానికి దోహదపడతాయని అన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని అన్నారు.



# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ రక్షణ సేన ప్రధాన కార్యదర్శి గా శీలం వీరేందర్ కుమార్ నియామకం

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రధాన కార్యదర్శి శీలం వీరేందర్ కుమార్ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క నియమించారు. ఈ సందర్భంగా శీలం వీరేందర్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తూ జిల్లా ప్రధానకార్యదర్శి గా తనని నియమించిన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.



# జయ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 టీ జంక్షన్ వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి న్యూస్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి )** కూకట్ పల్లి జయ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 టీ జంక్షన్ వద్ద కిట్టి పార్టీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం రోజు మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి సభ్యుల తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జి.బ్రహ్మేంద్ర ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను తీసుకొని అన్నా సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ.



# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీందర్**

**ఉప్పల్, సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యం లో డివిజన్ కార్యాలయం వద్ద, వివిధ కాలనీలలోని గణేష్ మండపాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం "జనగణమన "తో పాటు "వందేమాతరం"గీతాన్ని ఆలపిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యత తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణింద్ర , డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్‌రావు ముదిరాజ్ , నామా శ్రవణ్ , కోశాధికారి దువ్వల రమేష్ , ఓబీసీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ , డివిజన్ ఉపాధ్యక్షులు నామ అనిత బీజేపీ సీనియర్ నాయకులు ఫకీర్ నర్సిరెడ్డి, యువమోర్చా జిల్లా నాయకులు ఆకుల బుషికేష్ ,నాయకులు రాకేష్ సతీష్ చారి, కళ్యాణ్ నర్సింగ్ అభిరామ్, రాహుల్, సందీప్, యశ్వంత్ తదితర నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కవ్వగూడ సర్పంచ్ కుక్కల ఇందిరమ్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కవ్వగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ కుక్కల ఇందిరమ్మ, ఉప సర్పంచ్ సత్తయ్య ముదిరాజ్ తో పాటు వార్డు సభ్యులు మరో వంద మంది నాయకులు గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నారు ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడమే కాకుండా 500 కే గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు తీసుకువచ్చి ప్రతి పేదవారికి అందే విధంగా అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేసి మౌలికవస్తులు కల్పించడానికి ప్రభుత్వం నిధులు మంజూరులో ఎక్కడ జాప్యం చేయకుండా పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఎంతోమంది ఇతర పార్టీల నుంచి పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నీరటి తన్విరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్,సర్పంచులు ప్రభాకర్ గౌడ్, రవి నాయక్, రామ్ గోపాల్, మల్చలం లక్ష్మీ లింగం, నాయకులు గణేష్ గుప్తా,నీరటి రాజు, దండు ఇస్త్రారి, కుక్కల బాలు, ఆంజనేయులు, గోపాల్ నాయక్, రాజు, నరసింహ, ప్రభు సాగర్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, రమేష్ యాదవ్, అంజయ్య, ప్రభాకర్ యాదవ్, కుమార్, సాయి, రాకేష్, ఈశ్వర్, కవ్వ గూడ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయభేరి పార్క్‌లో వినాయకునికి ప్రత్యేక పూజలు



**కొంపల్లి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి )** జయభేరి పార్క్ ఫార్మర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని పూజా కార్యక్రమంలో కొంపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జయబేరి గోపాల్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొంపల్లిలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**కొంపల్లి సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి )** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కొంపల్లిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వం, అప్పటి భారత సైన్యం పాత్ర కీలకమని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు జనార్దన్ రెడ్డి, మాజీ రాష్ట్ర మహిళా నాయకురాలు సరిత రావు, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శివాజీ రాజు, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, బీజేవైఎం అధ్యక్షుడు మహేందర్ సాగర్, కొంపల్లి నాయకులు మధు, ఆకుల శ్రీనివాస్, మహేశ్వర రెడ్డి, మాధురి, రామిరెడ్డి, జగదీష్, ఆస్కాని సతీష్, మహిపాల్ రెడ్డి, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ వేళ... నాగోల్ పోలీస్ స్టేషన్ లో భావోద్వేగ దృశ్యం...

నాగోల్ ఎస్ఐలు శివ నాగ ప్రసాద్, రమేష్‌లకు ఘన సత్కారం

ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో సిబ్బంది భావోద్వేగ వీడ్కోలు



**అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** విధుల్లో సహచరులుగా.. స్టేషన్‌లో కుటుంబ సభ్యులుగా మెలిగిన ఇద్దరు ఎస్ఐలకు నాగోల్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. మల్కాజిగిరి కమిషనరేట్ ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్న పి.శివ నాగ ప్రసాద్, వి.రమేష్‌లు చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా గురువారం నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.బదిలీపై వెళ్తున్న ఎస్ఐలకు స్టేషన్ సిబ్బంది పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించారు. ఆత్మీయతకు ప్రతీకగా పూల వర్షం కురిపిస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఇన్నాళ్లు కలిసి విధులు నిర్వర్తించిన సహచరులు బదిలీపై వెళ్తుండటంతో పలువురు సిబ్బంది భావోద్వేగానికి గురయ్యారు.కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి పనిచేసిన సిబ్బంది పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ పేర్కొన్నారు. బదిలీలు పోలీసు శాఖలో సహజ ప్రక్రియేనని, ఒక ప్రాంతంలో ఎంతకాలం పనిచేసినా ఏదో ఒక దశలో కొత్త ప్రాంతానికి వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. సహచరులు బదిలీపై వెళ్తున్న సందర్భంలో వారితో ఏర్పడిన అనుబంధాన్ని గుర్తుచేసుకోవడం సహజమేనంటూ ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.విధుల్లో ముద్ర వేసిన ఎస్ఐలు శివ నాగ ప్రసాద్, రమేష్‌లు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేశారని ఇన్‌స్పెక్టర్ ప్రశంసించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, నేరాల నియంత్రణ, ప్రజలకు అందుబాటులో ఉండటం వంటి అంశాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని తెలిపారు.

**బదిలీ.. కొత్త అనుభవాలకు బాట**

పోలీసు శాఖలో బదిలీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని మక్బూల్ జానీ అన్నారు. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించడం ద్వారా అధికారులు భిన్నమైన పరిస్థితులను ఎదుర్కొని తమ అనుభవాన్ని మరింత విస్తరించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. కొత్త ప్రాంతంలో బాధ్యతలు స్వీకరించే అధికారులు అక్కడి పరిస్థితులను అర్థం చేసుకుని ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించేందుకు కృషి చేయాలని సూచించారు.అనంతరం శివ నాగ ప్రసాద్, రమేష్‌లకు జ్ఞాపికలు అందజేసి ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ ఘనంగా



వీడ్కోలు పలికారు. చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లోనూ సమర్థవంతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఎస్ఐలు సూర్య నాయక్, మమత, ఉమా, దశరథ్,నరసింహ, ఏఎస్ఐలు

# భారత డీకార్బనైజేషన్ ప్రయాణాన్ని వేగవంతం

పరిశ్రమల నుంచి రూ.3,590 కోట్ల పెట్టుబడుల హామీ

సిఐఐ బిఈఈ సంయుక్తంగా ఇండియా హీట్ పంప్ అట్లాస్' ప్రారంభం

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి): 25వ ఎడిషన్ సిఐఐ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ 2026లో విధాన రూపకర్తలు, పరిశ్రమల ప్రముఖులు, సాంకేతికత అందించే సంస్థలు, విద్యావేత్తలు మరియు సుస్థిరత నిపుణులు ఒకచోట చేరి, ఇంధన సామర్థ్యం, స్వచ్ఛమైన సాంకేతికతలు మరియు సుస్థిర విధానాల ద్వారా భారతదేశాన్ని నెట్-జీరో ఆర్థిక వ్యవస్థ వైపు వేగంగా తీసుకెళ్లడంపై చర్చించారు.భారతదేశం తదుపరి దశలో చేపట్టనున్న మార్పులకు వేగవంతమైన విద్యుదీకరణ, స్వచ్ఛమైన సాంకేతికతల విస్తృత వినియోగం, డిజిటల్ పరిష్కారాల అధిక స్వీకరణతో పాటు ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సంస్థల మధ్య మరింత బలమైన సహకారం అవసరం.భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ డైరెక్టర్ జనరల్ శ్రీ కృష్ణ చంద్ర పాణిగ్రహి తన కీలక ప్రసంగంలో మాట్లాడుతూ.. సిఐఐ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ 25వ ఎడిషన్ భారతదేశ ఇంధన సామర్థ్య ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది. గత 25 సంవత్సరాల అనుభవాల నుంచి పాఠాలను తీసుకుని, భారత్ తన రూపాంతరాత్మక అభివృద్ధి దశలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ముందుకు సాగాలి.ఈ అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి ఇంధనం అందుబాటులో ఉండటంతో పాటు విశ్వసనీయంగా ఉండాలి. పెరుగుతున్న ఇంధన డిమాండ్‌ను తీర్చడంలో ఇంధన సామర్థ్యం మరియు విద్యుదీకరణ కీలక పాత్ర పోషిస్తాయి. పెద్ద పరిశ్రమలు గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో స్వీకరణ వేగవంతం కావాల్సిన అవసరం ఉంది.

# సెప్టెంబర్ 17 ను స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకోవాలి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్





**మంచిర్యాల :** సెప్టెంబర్ 17 సందర్భం గా ఈ స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకుని, తెలంగాణ రాష్ట్ర అభివృ ద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కు అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసు ల గౌరవ వందనం స్వీకరించి, కమిషనరేట్ కార్యాలయ భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతంతో పాటు రాష్ట్ర గీతం లి“జయ జయహే తెలంగాణ ”ను ఆలపించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలందరికీ ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రక దినమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తెలంగాణ ప్రాంతం ప్రజాపాలనలోకి వచ్చిన సెప్టెంబర్ 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు.ఇదే రోజున అప్పటి నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై,సమగ్ర భారతదేశంలో అంతర్భాగంగా మారిందన్నారు.ఈ చారిత్రక పరిణామం కోసం నాడు ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేసిన వారందరినీ ఈ సందర్భంగా గౌరవంగా స్మరించుకోవాలని తెలిపారు.వారి త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేసేలా ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ శాఖ తరఫున ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారికి భద్రత, సౌకర్యాలు కల్పించడం, శాంతి భద్రతలను మరింత పటిష్టంగా పరిరక్షించడం తమ ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ తెలిపారు.ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందిస్తూ, శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ,రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యకు తక్షణ పరిష్కారం,



**ఉప్పల్,సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి :** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని న్యూ రాంనగర్ బి బ్లాక్ సిద్ధయ్య గల్లీలో ఇంటర్ పోల్ ఏర్పాటు చేయాలని మిత్రులు రగిరి జ్ఞానేశ్వర్, నవీన్ కాలనీ వాసులు స్థానిక బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ మాస దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే శేఖర్ మాస ఈ సమస్యను ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు వెంటనే స్పందించి ఇంటర్ పోల్ ఏర్పాటు చేశారు.ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించిన శేఖర్ మాస కు , తక్షణమే స్పందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి సంబంధిత అధికారులకు కాలనీ వాసులు హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తిశ్రద్ధల మధ్య లంబోదర సేన వినాయకుడి దర్శనం.. శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** ఓల్డ్ అల్వాల్ జ్యోతి నగర్‌లో లంబోదర సేన ఆధ్వర్యంలో శ్రీ వినాయకుడిని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు నిర్వహించిన ప్రత్యేక పూజల్లోపాల్గొని స్వామివారికి కొబ్బరికాయం కొట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొంది, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హరి ప్రకాష్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. లంబోదర సేన సభ్యులు, కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో సాజిత్, అభి, బొమ్మరాజు, మల్లారెడ్డి, వివేకానంద, ఉదయ్ కుమార్, రిత్విక్, సాయి తేజతో పాటు పలువురు కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఆకుల రాకేష్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**జాతీయ జెండాతో పాటు జనగణమన వందేమాతరం గీతాలను ఆలపించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ**

**వివిధ మండపాల కాలనీ వాసులు**



**ఉప్పల్ ,సెప్టెంబర్ 17, ప్రజాజ్యోతి** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఆకుల రాకేష్ ఆధ్వర్యం లో సెప్టెంబర్ 17 హైదరాబాద్ విమోచన దినోత్సవం తెలంగాణకు స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు సంబరాలు చేసుకుంటున్న వేళ. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి కావస్తున్న వేళ 6 చరణాల పూర్తి గేయాన్ని ఉప్పల్లో వివిధ కాలనీలో గణేష్ మండపాల దగ్గర జాతీయ జెండాతో పాటు వందేమాతరం గేయాన్ని ఆలపించారు ఉత్సవ సమితి కమిటీ సభ్యులు. ఉప్పల్ లోని భరత్ నగర్, న్యూ భరత్ నగర్ ,శేష సాయి నగర్, సౌత్ స్వరూప్ నగర్, ఉప్పల్ హిల్స్ మండపాల దగ్గర ఈ కార్యక్రమం జరిపారు ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ సభ్యులు, ఉప్పల్ శాఖ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ-కన్వీనర్
ఆకుల రాకేష్ తెలిపారు

# హర్యానాయక్ తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**తలకొండపల్లి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని హర్యానాయక్ తండాలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు చిత్రపటానికి గ్రామ సర్పంచ్ కోర్ర శిరీష కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు,గ్రామస్తులు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోర్ర శిరీష కృష్ణ నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి,గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి స్వయం పాలన కల్పించిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు.గిరిజన సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఏకైక నేత కేసీఆర్ అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఆయన హయాంలోనే గిరిజన రైతులకు రైతుబంధు,రైతుబీమా,24 గంటల ఉచిత విద్యుత్,కల్యాణలక్ష్మి,గిరిజన గురుకులాల ఏర్పాటు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయని గుర్తు చేశారు.లంబాడీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి తండాల రూపురేఖలే మార్చారని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం గిరిజనులను పట్టించుకోవడం లేదని,తిరిగి కేసీఆర్ పాలన రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోర్ర శిరీష కృష్ణ నాయక్,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,వార్డు సభ్యులు దశరథం,దీప్లా నాయక్,నాయకులు ఈ.సురేష్,చందు,వెంకటేష్,కృష్ణ,భాస్కర్,గణేష్,రవి,నవీన్,హరి,వినోద్ మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాటసింగారం పండ్ల మార్కెట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వ్యవసాయ రంగ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు నివాళులు అర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజాస్వామిక పాలనకు నాంది. రాచరిక పాలనకు ముగింపు పలికి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణలో ప్రజాస్వామిక పాలనకు నాంది పలికిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరచారి, మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, కమిటీ సభ్యులు మచ్చేందర్‌రెడ్డి, నరసింహ, అంజయ్య, జైపాల్‌రెడ్డి, బండి మధుసూదన్‌రావు, గణేష్‌నాయక్, రఘుపతిరెడ్డి, వెంకటేశ్వర్లుగుప్తా, ఇబ్రహీంతో పాటు పలువురు

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు
శంషాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకలు
జాతీయ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** ఉద్యమకారులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు డిమాండ్ చేశారు.తెలంగాణ సమైక్యత ( విమోచన ) దినోత్సవ వేడుకలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో కాలయాపన చేస్తూ ఉద్యమకారులను నిరాశకు గురిచేయవద్దని సూచించారు. ప్రభుత్వం వద్ద వందల ఎకరాల భూమి ఉన్నప్పటికీ పొంతన లేని కారణాలతో హామీలను దాటవేయడం సరికాదన్నారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, నాయకులు బాలు, భీమయ్య, దేవమ్మ, కవిత, జ్యోతి, నరేష్, కృష్ణవేణి, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రానగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

ఇంద్రానగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన సేవా కార్యక్రమం
ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ రఫీక్



**ఉప్పల్,సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి :** రామంతాపూర్ డివిజన్‌లోని ఇంద్రానగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ పాల్గొని, తన చేతుల మీదుగా భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సేవాభావాన్ని చాటుకున్న ఇంద్రానగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు వినోద్ చారి,రవి గౌడ్ నదీమ్ సాయి శరత్ సాయి తేజ అభినందించారు సేవే లక్ష్యం... మానవత్వమే మార్గం! ఈ కార్యక్రమంలో ఆదినారాయణ గౌడ్ గంగపుత్ర భాస్కర్ కేబుల్ అశోక్ ఎం డి నయీమ్ చోటు బాయ్ తదితరులు పాల్గొన్నారు

# బంగారం హాల్‌మార్కింగ్ ఛార్జీలను 67% పెంచడం అన్యాయం



**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** బంగారం హాల్‌మార్కింగ్ ఛార్జీలను ఒక్కో ఆర్టికల్‌కు ?45 నుంచి ?75కు పెంచడంపై ఆల్ ఇండియా జెమ్ & జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం మరియు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ తక్షణమే సమీక్షించాలని, అన్ని భాగస్వాములతో సంప్రదింపులు పూర్తయ్యే వరకు ప్రస్తుత ?45 ఛార్జీనే కొనసాగించాలని కోరింది. ఈ పెంపు 14 సెప్టెంబర్ 2026న జారీ చేసిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆమెండ్‌మెంట్ రెగ్యులేషన్స్, 2026 ద్వారా నోటిఫై చేయబడింది. సవరించిన షెడ్యూల్ XIII ప్రకారం, గుర్తింపు పొందిన అస్సేయింగ్ అండ్ హాల్‌మార్కింగ్ సెంటర్స్ కు ఆభరణాల వ్యాపారులు చెల్లించాల్సిన బంగారం హాల్‌మార్కింగ్ ఫీజు ఒక్కో ఆర్టికల్‌కు ?75గా నిర్ణయించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ?45 ఛార్జీతో పోలిస్తే ఇది ఒక్కసారిగా సుమారు 67% పెంపు.పూర్తిగా హామీ, పారదర్శకత మరియు వినియోగదారుల రక్షణకు హాల్‌మార్కింగ్ ఒక ముఖ్యమైన చర్య అని జీజేసీ ఎప్పటినుంచో మద్దతు ఇస్తోంది. కాబట్టి జీజేసీ అభ్యంతరం హాల్‌మార్కింగ్‌కు కాదు. హాల్‌మార్కింగ్ పరిమాణం, భౌగోళిక పరిధి గణనీయంగా విస్తరించిన సమయంలో తప్పనిసరి నిబంధనల అమలు ఖర్చును భారీగా పెంచడంపైనే తమ అభ్యంతరం ఉందని కౌన్సిల్ తెలిపింది. హాల్‌మార్కింగ్ ఫీజును పెంచడం ద్వారా ఇప్పటికే హాల్‌మార్కింగ్ వ్యవస్థలో ఉన్న ప్రాథమిక సమస్యలు పరిష్కారం కావని జీజేసీ పేర్కొంది.

# హర్యానాయక్ తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**తలకొండపల్లి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని హర్యానాయక్ తండాలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు చిత్రపటానికి గ్రామ సర్పంచ్ కోర్ర శిరీష కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు,గ్రామస్తులు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోర్ర శిరీష కృష్ణ నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి,గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి స్వయం పాలన కల్పించిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు.గిరిజన సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఏకైక నేత కేసీఆర్ అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఆయన హయాంలోనే గిరిజన రైతులకు రైతుబంధు,రైతుబీమా,24 గంటల ఉచిత విద్యుత్,కల్యాణలక్ష్మి,గిరిజన గురుకులాల ఏర్పాటు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయని గుర్తు చేశారు.లంబాడీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి తండాల రూపురేఖలే మార్చారని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం గిరిజనులను పట్టించుకోవడం లేదని,తిరిగి కేసీఆర్ పాలన రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోర్ర శిరీష కృష్ణ నాయక్,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,వార్డు సభ్యులు దశరథం,దీప్లా నాయక్,నాయకులు ఈ.సురేష్,చందు,వెంకటేష్,కృష్ణ, భాస్కర్,గణేష్,రవి, నవీన్,హరి,వినోద్ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత డీకార్బనైజేషన్ ప్రయాణాన్ని వేగవంతం

పరిశ్రమల నుంచి రూ.3,590 కోట్ల పెట్టుబడుల హామీ
సిఐఐ బిఈఈ సంయుక్తంగా ఇండియా హీట్ పంప్ అట్లాస్' ప్రారంభం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** 25వ ఎడిషన్ సిఐఐ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ 2026లో విధాన రూపకర్తలు, పరిశ్రమల ప్రముఖులు, సాంకేతికత అందించే సంస్థలు, విద్యావేత్తలు మరియు సుస్థిరత నిపుణులు ఒకచోట చేరి, ఇంధన సామర్థ్యం, స్వచ్ఛమైన సాంకేతికతలు మరియు సుస్థిర విధానాల ద్వారా భారతదేశాన్ని నెట్-జీరో ఆర్థిక వ్యవస్థ వైపు వేగంగా తీసుకెళ్లడంపై చర్చించారు. భారతదేశం తదుపరి దశలో చేపట్టనున్న మార్పులకు వేగవంతమైన విద్యుదీకరణ, స్వచ్ఛమైన సాంకేతికతల విస్తృత వినియోగం, డిజిటల్ పరిష్కారాల అధిక స్వీకరణతో పాటు ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సంస్థల మధ్య మరింత బలమైన సహకారం అవసరం. భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ డైరెక్టర్ జనరల్ శ్రీ కృష్ణ చంద్ర పాణిగ్రాహి తన కీలక ప్రసంగంలో మాట్లాడుతూ.. సిఐఐ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ 25వ ఎడిషన్ భారతదేశ ఇంధన సామర్థ్య ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది. గత 25 సంవత్సరాల అనుభవాల నుంచి పాఠాలను తీసుకుని, భారత్ తన రూపాంతరాత్మక అభివృద్ధి దశలోకి అడుగుపెడుతున్న వేళ్ళలో ముందుకు సాగాలి. ఈ అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి ఇంధనం అందుబాటులో ఉండటంతో పాటు విశ్వసనీయంగా ఉండాలి. పెరుగుతున్న ఇంధన డిమాండ్‌ను తీర్చడంలో ఇంధన సామర్థ్యం మరియు విద్యుదీకరణ కీలక పాత్ర పోషిస్తాయి. పెద్ద పరిశ్రమలు గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో స్వీకరణ వేగవంతం కావాల్సిన అవసరం ఉంది.

# విముక్తి పోరాట స్ఫూర్తి.. అల్వాల్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**అల్వాల్, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** ఓల్డ్ అల్వాల్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద అల్వాల్ సర్కిల్ బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం లభించినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ చారిత్రక ఘట్టం తెలంగాణ ప్రజల స్వేచ్ఛా ఆకాంక్షలకు, ప్రజాస్వామ్య ప్రస్థానానికి కీలక మలుపుగా నిలిచింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. దేశం కోసం, స్వేచ్ఛ కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్ గౌడ్, సీనియర్ నాయకులు మల్లికార్జున గౌడ్, మాధవ్, శేఖర్, మాణిక్య రెడ్డి, వర్మ, మహిపాల్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, సంతోష్ గౌడ్, అనిల్, ప్రవంతితో పాటు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఆరంగర్ చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం

బైకును వెనకాల నుంచి ఢీకొన్న టిప్పర్ లారీ
బైక్ పై ఉన్న తండ్రి, కూతురు అక్కడికక్కడే మృతి
మృతులు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ కు చెందిన వారిగా గుర్తింపు
మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్దేవ్‌పల్లి పోలీసులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** పెండ్లి సామాన్లు కొనేందుకు బైక్ పై వెళ్తున్న తండ్రి, కూతురును వెనకాల నుంచి టిప్పర్ లారీ ఢీకొని తండ్రి, కూతురు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరంగర్ చౌరస్తా వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ కాలనీకి చెందిన ఇస్మాయిల్ ఖాన్ (45) తన కూతురు బురుషాన్ బేగం (24) తండ్రి తన టీవీఎస్ చాంప్ బైకుపై కూతురును పెండ్లి కుదరడంతో బుధవారం రాత్రి కూతురిని తీసుకొని పెండ్లి సామాన్లు కొనేందుకు వెళుతుండగా ఆరాంఘర్ చౌరస్తా కు రాగానే బైకు వెనుక్కి శ్రీ:శ్రీజాం://వవ.ఎఫ్ఫయిజాజా.ఎశీవ/శివవ72జువ6-ఎ౧02-43ఎ- 8076-9ఎ4ు7930ట962కాల కంకర లోడుతో వస్తున్న టిప్పర్ (టా 07 జె 3834) లారీ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ తండ్రి కూతురు వెళుతున్న బైకును బలంగా ఢీకొట్టడంతో బైక్ పై నుండి తండ్రి, కూతురు ఇద్దరు కిందపడడంతో వారిపై నుంచి టిప్పర్ లారీ వెళ్లడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైలార్దేవ్‌పల్లి పోలీసులు తెలిపారు.

# గ్యారసన్ ఇంజనీరింగ్ (నార్త్) సికింద్రాబాద్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**బోయిన్ పల్లి,సెప్టెంబర్ 17.(ప్రజా జ్యోతి):** గ్యారిసన్ ఇంజనీరింగ్ (నార్త్) సికింద్రాబాద్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉద్యోగులు, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జీఈ (నార్త్) సికింద్రాబాద్ ఈఈ రాజేష్ కుమార్ మీనా, ఎంఈఎస్ కర్మచారి సంఘ్, సీడబ్ల్యూఈ (ఆర్మీ) సికింద్రాబాద్ జనరల్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్ కుమార్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కె. వెంకట్రామయ్య, వైస్ ప్రెసిడెంట్ బి. భరత్ దాస్, జాయింట్ సెక్రటరీ డి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు శ్రమ, నైపుణ్యం, సృజనాత్మకతకు ప్రతీక అని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో కార్మికులు, సాంకేతిక నిపుణులు, ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారందరికీ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# జై గణేశా జయము నియమయ్యా

**1 లక్ష 5 వేల రూపాయలకు విఘ్నేశ్వరుని లడ్డూని దక్కించుకున్న**
**మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

**ఉప్పల్, సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి** :బీరప్ప గడ్డ డివిజన్లోని ధర్మపురి కాలనీలో షిరిడి సాయిబాబా ఆలయం లో గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డు వేలం పాట కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. లడ్డు వేలం పాటలో చిలుక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఎంతో ఉత్కంఠ భరితమైన పోటీలో ఆ విగ్నేశ్వరుడు తో పాటు పూజించబడిన పవిత్రమైన లడ్డుని 1 లక్ష 5 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ. ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో నవరాత్రులు పూజింపబడిన పవిత్రమైన విఘ్నేశ్వర లడ్డూని పొందడం నా పూర్వజన్మ సుకృతమని తెలుపుతూ గతంలో కార్పొరేటర్ గా సాయిబాబా ఆలయము నుండే నా ప్రస్థానం ప్రారంభమైందని తెలుపుతూ ఎంతో ప్రతిష్ట గాంచిన శక్తివంతమైన సాయిబాబా ఆలయం లో ఏ కోరికలు అడిగినా తీర్చే ఈ సాయిబాబా ఆలయం లో విఘ్నేశ్వరుని లడ్డును పొందడం నిజంగా చాలా అదృష్టంగా భావిస్తున్నానుఅని తెలుపుతూ వారు చేజిక్కించుకున్న లడ్డుని అందరి భక్తులకు పంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలు వినాయక మండపాలలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, గణనాథుని నవరాత్రి మహోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా కొనసాగు తున్నాయని వినాయకుడి మండపాల లో ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన అలంకరణ లైటింగ్ లు ప్రజలను ఎంతో ఆకట్టుకుంటు న్నాయని తెలుపుతూబస్తీలలో కాలనీలలో ప్రజలుఈనవరాత్రి ఉత్సవాలలో ఎంతో ఆనందం గా పాల్గొంటున్నారని పిల్లాపాప లతో ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో నిత్య జీవన శైలిలో ఎంతో బిజీ బిజీగా ఉండే వాతావరణం నుండి ఈ నవరాత్రి ఉత్సవాలలో కాలనీలో బస్తీల్లో కుటుంబాలన్నీ ఒక్క దగ్గరికి చేరి ఎంతో ఆనంద ఉత్సవాలతో గడుపు తున్నారని అన్నారు.
ఈ వినాయక మండపాలు కుటుంబాల మధ్య ఆప్యాయత పెరగడానికి దోహదపడతాయని అన్నారు. విగ్నేశ్వరుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను అని తెలిపారు.


కార్యక్రమంలో ధర్మపురి కాలనీ కమిటీ సభ్యులు మధుకర్ రెడ్డి మాణిక్ ప్రభు, ప్రవేశ సింగ్ , భాస్కర్ రెడ్డి, ఎస్,వి, శర్మ , శ్రీనివాస్ రెడ్డి,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని అన్నారు.

# సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్.

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి )**తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను నేడు షాపూర్నగర్ లో సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా యూసఫ్ పాల్గొని మాట్లాడుతూ హైద్రాబాద్ సంస్థానంలో నిజాం రజాకార్ల అరాచకానికి వ్యతిరేకంగా,భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి కొరకు విముక్తి కొరకు కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తే తెలంగాణ ప్రాంతంలోని ప్రతి పల్లె సాయుధ పోరాటంలో పాల్గొని భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచి నిజాంను గద్దె దింపే సమయంలో నిజాం తన ఓటమి నిర్ణయమైందని భావించి కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తే భూస్వాముల భూములు పోతాయని అప్పటి నెహ్రూ ప్రభుత్వానికి విలీనం అవుతమా అని సందేశం వచ్చాకే పటేల్ సైన్యం వచ్చిందని,కానీ ఆ సైన్యం రజాకార్లతో యుద్ధం చెయ్యకుండా నిజాంను గోవర్నరుగా నియమించడం భూస్వాములకోసమే తప్ప ప్రజా రాజ్యం కోసం కాదని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ సాయుధ పోరాటం చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీనేనని దానికి వారసులం మనమే తప్పిస్తే బీజేపీ కాంగ్రెస్ కు లేదని అన్నారు. సాయుధ పోరాటం లేకపావడం వల్ల బీజేపీ చరిత్రను వక్రీకరిస్తూ విమోచనం,హిందూ ముస్లిం ల మధ్యగా గొడవగా చిత్రీకరిస్తూ చరిత్రను మారుస్తున్నారని యెన్నటికైనా నిజం ప్రజలకు తెలుస్తుందని బీజేపీ అబద్దాలు తేలిపోతుందని అన్నారు. ఈ



కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ కౌన్సిల్ సభ్యులు నర్సింహారెడ్డి,సిపిఐ నాయకులు బక్కరి మల్లేష్, శ్రీనివాస్, మహేందర్, సిపిఎం శ్రీనివాస్,సిపిఐ మహేందర్, రాజేష్,రమేష్ ,మహేష్,భీష్మ ,సుంకిరెడ్డి,శేఖర్, ప్రవీణ్,రవి, మల్లేష్ లతో పాటు వందలాది మంది నాయకులు పాల్గొన్నారు

# విమోచన చరిత్రను దాచొద్దు!

**వీరుల త్యాగాలను మరుగునపెట్టడం సరికాదు**
**బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి**

చేవెళ్ల, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి): తెలంగాణ విమోచన పోరాట చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం మరుగునపెట్టొద్దని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో చేవెళ్లలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ ప్రజలు పెద్దఎత్తున పోరాటం చేశారని తెలిపారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన చర్యల అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై ప్రజలకు విముక్తి లభించిందన్నారు. విమోచన దినోత్సవాన్ని వివిధ పేర్లతో నిర్వహిస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అనంత్‌రెడ్డి విమర్శించారు. ఓట్ల కోసం చారిత్రక వాస్తవాలను పక్కన పెట్టడం సరికాదన్నారు. “నిజాం పాలనలో పీడించబడిన ప్రజల చరిత్రను కూడా గుర్తించాలి. అమరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలి” అని అన్నారు. తెలంగాణ చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం మరుగునపరచడం సరికాదని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు



అనుగుణంగా పాలన సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వైభవ్ రెడ్డి, కౌన్సిలర్లు కరికే మీనాక్షి సత్యనారాయణ, అత్తిలి మనీషా అనంత్ రెడ్డి, పెద్దోళ్ల దయాకర్, ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ, చేగూరి ప్రవీణ్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జి.శ్రీనివాస్‌రెడ్డి, జి.పురుషోత్తంరెడ్డి, చిర్ర శ్రీనివాస్, ఏ.రాజు, రమేష్, బీరప్ప, కర్ణాకర్, వడ్డే గణేష్, అశోక్, బి.చంద్రశేఖర్ రెడ్డి, కే.చంద్రశేఖర్‌రెడ్డి, హర్షిత్, జై సింహారెడ్డి, రాకేష్, మధుసూదన్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, శ్రీకాంత్, పి.వెంకటేష్, సీహెచ్ నరసింహులు, చాకలి శ్రీనివాస్, తెలుగు శ్రీనివాస్, కే.మహేందర్, నగేష్, నాగరాజు, కృష్ణారెడ్డి, గోవర్ధన్, శ్రీతంరెడ్డి, మల్లేష్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పీసరి మహిపాల్ రెడ్డి**

**శామీర్ పేట్, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చైర్‌పర్సన్‌తో కేక్ కట్ చేయించిన అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అలియాబాద్ మున్సిపాలిటీ ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు పార్టీ ప్రతిష్ట కోసం శిరీష కృష్ణారెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఉమ్మడి శామీర్‌పేట మండలం నుంచి భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా, సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులకు చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్



# టీమ్ చాణిక్య ఏ చాణిక్యపురి కాలనీ . శక్తి సాయి నగర్ డివిజన్ మహాగణపతిని దర్శించుకున్న ఎం.బి. కృష్ణ యాదవ్



ఈ రోజు మహాగణపతిని దర్శించుకున్న .ఎంబి.కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి.దుర్గా మాధవి యాదవ్. అఖిలభారత యాదవ్ మహాసభ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు ఆ స్వామివారి ప్రత్యేక పూజలు పాల్గొని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఆ విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను గణేష్ . కిట్టు.రోహిత్.గోపాల్. సాయి.రామ్.నరేందర్..

# మోదీ పుట్టినరోజు.. రోగులకు పండ్ల పంపిణీ

**చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**



**చేవెళ్ల, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్లలో బీజేపీ నాయకులు సేవా కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, డాక్టర్ వైభవ్‌రెడ్డి, కౌన్సిలర్లు పెద్దోళ్ల దయాకర్, మనీషా అనంత్‌రెడ్డి, మీనాక్షి సత్యనారాయణ మాట్లాడుతూ.. మోదీ జన్మదినాన్ని వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పేదలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం కార్యకర్తల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చేగురి ప్రవీణ్‌రెడ్డి, పత్తి సత్యనారాయణ, అశోక్, చంద్రశేఖర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, మల్లేష్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, రాజు, బీరప్ప, కరుణాకర్‌తో పాటు కార్యకర్తలు, అభిమానులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న ఎం బి కృష్ణ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న .ఎంబి.కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆ స్వామివారి ప్రత్యేక పూజలు పాల్గొని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఆ విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# కరెంట్ సమస్యకు చెక్.. రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

**రామన్న గూడలో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు**
**కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్**

**చేవెళ్ల, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో రామన్నగూడ వార్డులో



విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలో రెండు కొత్త 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గి గ్రామస్తులకు మెరుగైన విద్యుత్ సేవలు అందనున్నాయని 10వ వార్డు కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ తెలిపారు. గ్రామంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వాడు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోహన్, దామోదర్‌గౌడ్, విద్యాసాగర్, దామోదర్, రమేష్, ఆంజనేయులు, గోపాల్, సుదర్శన్, నర్సింలు, పెద్దోళ్ల మల్లయ్య, ముకుందరెడ్డి, చాకలి బాబు, బంటు అంజయ్య, మల్లేశం, మంగలి నారాయణ, కొనల బుచ్చయ్య, పెద్దోళ్ల శ్రీశైలం, చితంపల్లి రమేష్

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

ఏవిఎన్ రెడ్డి కీలక చర్చలు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** విద్యారంగంలో ఉపాధ్యాయులు,ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణి ని కలిసి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీలు విజ్ఞప్తి చేశారు.ప్రధానంగా డిఎస్సి ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడం, బదిలీలు--పదోన్నతులకు వార్షిక క్యాలెండర్ విడుదల చేయడం, ఎస్ ఎస్ ఏ, కేజీబీవీ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పునర్వ్యవస్థీకరణలో టిపియూఎస్ ప్రతినిధులకు స్థానం కల్పించాలని కోరారు.దీర్ఘకాలంగా పదోన్నతులు లేకుండా పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ కు జి హెచ్ ఎం, ఎంఈఓ పదోన్నతులు కల్పించడం, రాష్ట్రంలోని 260 అప్‌గ్రేడెడ్ హైస్కూళ్లలో జిహెచ్ఎం పోస్టులను భర్తీ చేయడం, ప్రతి మండలానికి రెగ్యులర్ ఎం ఈ ఓ పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయడం వంటి అంశాలపై కూడా ఎమ్మెల్సీలు ప్రభుత్వంతో చర్చించారు. జిహెచ్ఎం, ఎం ఈ ఓ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసి, అనంతరం బదిలీల ప్రక్రియ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, పౌర బాధ్యతలను పెంపొందించే లక్ష్యంతో '25 క్రోర్ చిల్డ్రన్స్ డ్రీమ్స్ కార్యక్రమం కింద తెలంగాణవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో పెయింటింగ్, ఎలొక్యూషన్ పోటీలు నిర్వహించాలనే ప్రతిపాదనను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.విద్యారంగ అభివృద్ధితో పాటు ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో నిరంతరం చర్చిస్తూ, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య,ఏవీఎన్ రెడ్డి తెలిపారు.

# పడకల్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**తలకొండపల్లి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** జాతీయ సమైక్యతా దినోత్సవం,ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పడకల్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు.రాచరిక పాలన నుంచి తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలన దశకు పరివర్తన చెందిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఎంపీ డాక్టర్ మల్లు రవి సహకారంతో గ్రామాలలో పేదలకు అన్ని వసతులు కల్పిస్తామన్నారు.సన్న బియ్యం,ఉచిత విద్యుత్,సబ్సిడీపై సిలిండర్,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇళ్లు,రైతులకు సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపులు,సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజ్,ఐమాక్స్ లైట్లు వంటి అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.జాతీయ సమైక్యత,ప్రజాస్వామ్య విలువలు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ రమాదేవి,ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెరియార్ సామాజిక సంస్కరణలు మరువలేనివి

డిబిఎస్ఏ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి మహేష్
ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:** సామాజిక అసమానతలు, కుల వివక్ష, మూఢనమ్మకాలపై జీవితాంతం పోరాడిన మహనీయుడు ఈ.వీ. రామస్వామి పెరియార్ అని డిబిఎస్ఏ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి మహేష్ అన్నారు. 147వ పెరియార్ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పెరియార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ... సమాజంలో వెనుకబడిన వర్గాలకు ఆత్మగౌరవం, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం అందాలనే లక్ష్యంతో పెరియార్ చేసిన కృషి చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల హక్కుల కోసం విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. వంగాల విష్ణువర్ధన్, డీబీఎస్ఏ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ... మహనీయుల చరిత్రను వాస్తవ ఆధారాలతోనే ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత రచయితలు, మేధావులు, సామాజిక వర్గాలపై ఉందన్నారు. పెరియార్ వంటి సామాజిక సంస్కర్తల ఆలోచనలను యువత అధ్యయనం చేసి సమానత్వం, సామాజిక విలువలను కాపాడేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినోద్. శ్రీకాంత్. ప్రణీత్ రాజ్. భూపతి. భరత్. నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెరియార్‌కు నివాళులు అర్పించారు.

# పీఎం జ్ఞాపికల ఇ-వేలం 8వ ఎడిషన్‌ను ప్రారంభించిన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర షెకావత్

**అధికారిక పోర్టల్ ద్వారా 17 సెప్టెంబర్ 2026 నుంచి ఇ-వేలం ప్రారంభం**

**ఇ-వేలం ద్వారా భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, కళ, హస్తకళలను ప్రతిబింబించే 1,498 జ్ఞాపికల విక్రయం**

**నమామి గంగే కార్యక్రమానికి మద్దతుగా వేలం ద్వారా వచ్చిన ఆదాయం**



సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ అగర్వాల్ సమక్షంలో ఇవాళ న్యూఢిల్లీలో పీఎం జ్ఞాపికల ఇ-వేలం 8వ ఎడిషన్‌ను కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభించారు. గౌరవ ప్రధానమంత్రికి పలు సందర్భాల్లో బహూకరించిన ప్రత్యేక జ్ఞాపికలను సొంతం చేసుకునే సువర్ణావకాశాన్ని దేశ పౌరులకు, కలెక్టర్లకు, సంస్థలకు, కళా-సంస్కృతి ప్రేమికులకు ఈ ఇ-వేలం కల్పిస్తోంది. పీఎం జ్ఞాపికల ఇ-వేలం 8వ ఎడిషన్ 17 సెప్టెంబర్ 2026 నుంచి ఒఒఒ.జూఎవవవవత్శీం.స్త్రశీజ.ఱఅ. అధికారిక పోర్టల్ ద్వారా ప్రారంభం అవుతుంది.

శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఈసారి మొత్తం 1,498 జ్ఞాపికలను వేలానికి పెడుతున్నట్లు తెలిపారు. ఈ సేకరణ భారతదేశ గొప్ప, వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. దేశ కళాత్మక సంప్రదాయాలు, సంప్రదాయ హస్తకళలు, సాంస్కృతిక ఆచారాలు, ఆధ్యాత్మిక సంప్రదాయాలు, క్రీడా విజయాలను ప్రతిబింబించే వస్తువులు ఇందులో ఉన్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ జ్ఞాపికలను సేకరించటం వలన ఈ కార్యక్రమానికి అఖిల భారత గుర్తింపు లభించింది.రాష్ట్రాలవారీగా ఉన్న వస్తువుల సేకరణల ప్రాతినిధ్యం భారతదేశ భౌగోళిక, సాంస్కృతిక వైవిధ్యాన్ని మరింత స్పష్టంగా తెలియజేస్తోందని కేంద్రమంత్రి తెలిపారు. పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, అస్సాం, బీహార్, ఒడిశా రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో జ్ఞాపికలు ఉన్నట్లు వెల్లడించారు. ప్రత్యేక గుర్తింపు పొందిన 50 కీలక వస్తువులు ఈ 8వ ఎడిషన్‌లో ఉన్నాయని శ్రీ గజేంద్ర షెకావత్ తెలిపారు. వీటిలో కొన్ని విశిష్టమైన వస్తువులున్నాయి. రూ.13.50 లక్షల కనీస ధర గల కర్ణాటకకు చెందిన శ్రీరాముడి వెండి జ్ఞాపిక, రూ.9 లక్షల కనీస ధర గల కాకతీయ కళాతోరణం వెండి ప్రతిమ, రూ.7.50 లక్షల కనీస ధర గల ట్రీ ఆఫ్ లైఫ్ గోండ్ ఆర్ట్ పెయింటింగ్ ఫ్రేమ్, కనీస ధర రూ.6 లక్షలు గల జగన్నాథ పరివార్ రథం, రూ. 5.40 లక్షలు గల 99.99 ప్యూరిటీతో ఉన్న గోల్డ్ ప్లేటెడ్ ఫ్రేమ్డ్ రాధాకృష్ణ ఆర్ట్ వర్క్ వంటివి ఉన్నాయి. వరుస ఎడిషన్ల ద్వారా నిర్వహించిన పీఎం జ్ఞాపికల ఇ-వేలంలో పౌరులు, కలెక్టర్లు, సంస్థలు ఉత్సాహంగా పాల్గొన్నట్లు శ్రీ గజేంద్ర షెకావత్ తెలిపారు. పీఎం జ్ఞాపికలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఈ కార్యక్రమం పారదర్శకమైన విధానాన్ని అందిస్తుందన్నారు. అంతేకాక భారతదేశ విభిన్న కళా, సాంస్కృతిక సంప్రదాయాలను అభినందించేందుకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరిస్తూ... పీఎం జ్ఞాపికల ఇ-వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని నమామి గంగే కార్యక్రమానికి కేటాయిస్తారని మంత్రి వెల్లడించారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి, గంగా నది పునరుజ్జీవనం, పరిరక్షణకు చేపట్టిన జాతీయ మిషన్‌కు మధ్య సార్థకమైన అనుసంధానాన్ని ఈ కార్యక్రమం ఏర్పరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన డాక్యుమెంటేషన్, ప్రదర్శన, నిర్వహణ అంశాలను సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్ (ఎన్‌జీఎంఏ) చూసుకుంది. ఈ ప్రక్రియలో వివిధ భాగస్వాముల సహకారం ఉంటుంది. సాంకేతిక, పోర్టల్ సంబంధిత సహాయానికి ఎన్ఐసి, మూల్యాంకనం, విలువ నిర్ణయించేందుకు సంబంధిత అధికారులు, పేమెంట్ గేట్ వే సహాయానికి ఎస్‌బీఐ, విజయవంతంగా కొనుగోలు చేసిన వస్తువులను ప్యాకింగ్ చేసి డెలివరీ చేసేందుకు నిర్దేశిత ఫైన్ ఆర్ట్ హ్యాండ్లింగ్ ఏజెన్సీ వంటివి ఈ ప్రక్రియలో పాలుపంచుకుంటాయి.

ఇ-వేలంలో పాల్గొనే ముందు జ్ఞాపికలను వీక్షించేందుకు, వాటి కళాత్మక, సాంస్కృతిక ప్రాముఖ్యతను అర్థం చేసుకోవటానికి సందర్శకులకు ప్రత్యేక ప్రదర్శన ద్వారా అవకాశం కల్పిస్తారు. ఈ ప్రదర్శన ద్వారా భారతదేశ సంప్రదాయ హస్తకళలు, కళాత్మక పద్ధతులు, వైవిధ్యమైన సాంస్కృతిక విధానాలను ప్రజలు నేరుగా వీక్షించి తెలుసుకోవచ్చు. భారతదేశంలోని పౌరులు, కలెక్టర్లు, సంస్థలు, కార్పొరేట్ వారు, కళాభిమానులు, ప్రజలందరూ ఈ సేకరణను పరిశీలించి, ప్రదర్శనను సందర్శించాలని, పీఎం జ్ఞాపికల ఇ-వేలం 8వ ఎడిషన్‌లో పాల్గొనాలని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆహ్వానిస్తోంది.

పీఎం జ్ఞాపికల ఇ-వేలం... భారతదేశ వారసత్వం, కళ, హస్తకళలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని వేడుకగా జరుపుకునే కార్యక్రమం. ఇది ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించటంతో పాటు నమామి గంగే కార్యక్రమం ద్వారా మహత్తర జాతీయ లక్ష్యానికి తోడ్పడుతుంది.

# మాతృభాష గొప్పతనాన్ని చాటిన మండల స్థాయి పద్యాల పోటీలు



**తలకొండపల్లి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** మాతృభాష గొప్పతనాన్ని చాటుతూ తలకొండపల్లి మండల కేంద్రంలో 'పద్యాలతో రణం' కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.మండలంలోని ఉన్నత పాఠశాలల్లో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో పాల్గొని పద్యాలను చక్కగా ఆలపించారు.ముఖ్య అతిథి ఎంఈఓ చాంప్లా నాయక్ హాజరై మాట్లాడుతూ పద్యాల వల్ల ఏకాగ్రత,సంస్కారం పెరుగుతుందన్నారు.గెజిటెడ్ ఉపాధ్యాయురాలు ఝాన్సీ పిల్లల జీవన విధానంలో మాతృభాష,పద్యం ప్రాధాన్యతను వివరించారు.తెలుగు ఉపాధ్యాయులు మల్లికార్జున్ మాట్లాడుతూ జ్ఞాన సరస్వతి ఫౌండేషన్,ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గెలిచిన విద్యార్థులను ఈ నెల 21న జిల్లా స్థాయి పోటీలకు తీసుకెళ్తామన్నారు.తెలుగు ఉపాధ్యాయులు శ్రీరాములు,చుక్క శ్రీనివాస్ పద్యం పుట్టుపూర్వోత్తరాలు,తెలుగుకు ప్రాచీన హోదా తీసుకొచ్చిన జినవల్లభుని శాసన కంద పద్యం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్,కృష్ణవేణి,రాజేశ్వరి,శ్రీదేవి,ఆసియా,యాదమ్మ,రాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ

ముఖ్యఅతిథిగా మాజీ శాసన సభ్యులు డాక్టర్ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్





**ఉప్పల్,సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి** :తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రామంతాపూర్ మెయిన్ రోడ్ వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద జాతీయ స్ఫూర్తి, దేశభక్తి, ఐక్యతను ప్రతిబింబించేలా ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా నాయకులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,అనంతరం,జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. పటేల్ విగ్రహం నుంచి భారతమాత విగ్రహం వరకు భారీ ర్యాలీ,జెండా ఆవిష్కరణ అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం నుంచి రామంతాపూర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న భారతమాత విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.జాతీయ జెండాలతో,దేశభక్తి నినాదాలతో,రామంతాపూర్ అంతా జాతీయ స్ఫూర్తితో ఉత్సాహభరితం గా మారింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని పేర్కొన్నారు.దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన దృఢ సంకల్పం, నాయకత్వం, దేశ సమగ్రత పట్ల ఆయన అంకితభావం ప్రతి భారతీయుడి కీ స్ఫూర్తి దాయకమని అన్నారు.దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కుల కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ,రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, రేవు నరసింహ కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్ తిండేరు హనుమంతరావు, ఇటుకల వెంకటేష్, నందకిషోర్ యాదవ్, చంద్రమౌళి, సంకురి కుమారస్వామి, దర్శనాల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, మాసి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, సి హెచ్,రాములు, మహేశ్వర్ రెడ్డి, ఆది సత్యనారాయణ, ఉలిగొండ నారాయణ దాస్, గుండె బిక్షపతి, ఉపేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి ఆనంద్,



వేముల తిరుపతయ్య, రామబ్రహ్మం, ఓగిరాల సిద్ధార్థ, పత్రి శ్రీనివాస్, వల్లపు టిల్లు యాదవ్, పబ్బాల రాము, పర్వతాలు, నాగేష్, లింగం, మురళి మోహన్, డాక్టర్ యాదగిరి, ముకేశ్, మహిళా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి, భోగాల అరుణ, సువర్ణ షిండే, కీర్తి, రమాదేవి హబ్సిగూడ డివిజన్ నాయకులు, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ నాయకులు తదితరులు పెద్ద

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

**పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పరిగి పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ సరఫరా విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

నిమజ్జనం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. నిమజ్జనం వెళ్లే ప్రధాన రహదారులు, చెరువులు, కుంటల పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపడతామని, బ్లీచింగ్, విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లు, జేసీబీలు, ట్రాక్టర్లు, బారికేడ్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు పోలీస్, మున్సిపల్ శాఖలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. అందరూ సామరస్యంతో, శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించాలని, మత సామరస్యాన్ని కాపాడాలని ఆమె కోరారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథి, డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు, ఎక్సైజ్, పంచాయతీరాజ్, విద్యుత్, రెవెన్యూ, అటవీ తదితర శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ వినాయక మండపాల నిర్వాహకులు, మత పెద్దలు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మండపాల నిర్వాహకులకు నిబంధనలు, ట్రాఫిక్ మళ్లింపులు, ధ్వని కాలుష్య నియంత్రణ, లౌడ్‌స్పీకర్లు, డీజేలను నిర్ణయించిన పరిమితుల్లోనే వినియోగించాలని, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని కోరారు. శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించి, నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.

# మండల అధికారులు తనిఖీలు ఎక్కడ..?

పంచాయతీ అభివృద్ధి పనుల బిల్లులు ఇష్టానుసారంగా చెల్లిస్తున్నారా..?

ప్రజా ప్రతినిధులు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించరా..?

గ్రామాలను సందర్శించక కుంటుపడుతున్న పలు శాఖలు






**బషీరాబాద్, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండలంలోని గ్రామాల్లో పంచాయతీ అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనులు పూర్తయ్యాయా..? పనుల నాణ్యత ఎలా ఉంది..? నిబంధనల ప్రకారం పనులు జరిగాయా..? అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల ఇష్టానుసారంగా బిల్లులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. గ్రామాల్లో చేపడుతున్న పంచాయతీ అభివృద్ధి పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉన్నప్పటికీ వారి పర్యటనలు కనిపించడం లేదని గ్రామస్థులు అంటున్నారు. అధికారులు గ్రామాలను సందర్శించకపోవడంతో పలు శాఖల పనితీరు కుంటుపడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీరు తదితర అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. పనులు నాణ్యతతో జరుగుతున్నాయా లేదా, చేసిన పనులకు అనుగుణంగానే బిల్లులు మంజూరు చేస్తున్నారా అనే విషయాలపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాలలో పలు అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేసి గ్రామపంచాయతీలలో బిల్లులు విడుదల చేయాలని గ్రామంలో గ్రామస్తులు కోరుతున్నారు. కొన్ని గ్రామాలలో ఇష్టానుసారంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు గ్రామాల్లో పలు శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తేనే గ్రామాల్లోని వాస్తవ సమస్యలు వెలుగులోకి వస్తాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఇకనైనా మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రూ.16 వేల జరిమానా విధించిన నాంపల్లి 4వ అదనపు సెషన్స్ కోర్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) : హత్య కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.16 వేల జరిమానా విధిస్తూ నాంపల్లిలోని 4 వ అదనపు సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది. 4వ అదనపు సెషన్స్ న్యాయమూర్తి జె. విక్రమ్ గురువారం ఈ తీర్పు ప్రకటించారు. ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 110/2020కు సంబంధించిన సెషన్స్ కేసు (ఎస్సీనెం.282/2021)లో నిందితుడైన మూడే రాజు నాయక్ (37), తండ్రి ఎం. చంద్ర నాయక్, స్వస్థలం/నివాసం ఎస్.వి. నగర్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్‌పై నమోదైన కేసులో నేరం రుజువైంది. ఐపీసీ సెక్షన్లు 302, 379, 201 కింద నేరం నిరూపితం కావడంతో కోర్టు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు మొత్తం రూ.16,000 జరిమానా విధించింది.

**ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాని రమేష్**

పోలీసుల వివరాల ప్రకారం.. 2020 ఫిబ్రవరి 1న సాయంత్రం 6.30 గంటలకు పి. రమేష్ (50) బోరబండకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అయితే తిరిగి ఇంటికి రాలేదు. అదే రోజు రాత్రి 8.30 గంటలకు అతని స్నేహితుడు సాయి ఫోన్ చేయగా, తాను స్నేహితుడి ఇంట్లో ఉన్నట్లు రమేష్ చెప్పాడు. మరుసటి రోజు ఫిబ్రవరి 2న ఉదయం 10.30 గంటలకు రమేష్ ఫోన్ నంబర్ నుంచి అతని కోడలికి వాట్సాప్ సందేశం వచ్చింది. అనంతరం కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్పందన లేకపోవడంతో పాటు ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. దీంతో అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు**

ఫిర్యాదు ఆధారంగా ఎస్.ఆర్.నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో సేకరించిన శాస్త్రీయ, ఇతర ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం కేసుకు సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించడంతో న్యాయస్థానం నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది.

**పోలీసు బృందానికి అభినందనలు**

ఈ కేసులో దర్యాప్తు అధికారులు ఎస్. మురళీకృష్ణ, వి. నరసింహారెడ్డి కీలకంగా వ్యవహరించారు. ప్రభుత్వ తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవాణి వాదనలు వినిపించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్‌గా మన్నాటి బలరామ్ (పీసీ 30792), ప్రాసెస్ డ్యూటీలో బి. కృపేంద్ర (పీసీ 3974) విధులు



నిర్వహించారు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమగ్ర దర్యాప్తు చేసి, సరైన ఆధారాలను న్యాయస్థానం ముందు సమర్థవంతంగా సమర్పించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, కోర్టు సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

# కాంగ్రెస్‌కు రివర్స్ అవుతున్న అతి రాజకీయం!

**హైదరాబాద్ :** రాజకీయాల్లో వ్యూహాత్మక పైచేయి సాధించడం ఎంత కళో, దక్కిన ఆ ఆధిక్యతను పదిలపరుచుకుంటూ నిలబెట్టుకోవడం అంతకంటే పెద్ద పరిపక్వత. ఎదుటి పక్షం వేసే ఎత్తులకు పైఎత్తులు వేసి ఇరుకున పెట్టినప్పుడు వచ్చే మైలేజీని హుందాగా మలుచుకోవాలి తప్ప, అత్యుత్సాహంతో అతి చేస్తే అది అంతిమంగా చెట్టుకొట్టి మీదేసుకున్న చందంగా మారుతుంది. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌తో సాగిస్తున్న తాజా ఘర్షణల పర్వంలో సరిగ్గా ఇదే జరుగుతోందన్న భావన వ్యక్తమవుతోంది. అసెంబ్లీ వేదికగా మొదలైన వివాదంలో బీఆర్ఎస్ స్వయంకృతాపరాధంతో ఇరుక్కుపోయి, కాంగ్రెస్‌కు అయాచితంగా భారీ పొలిటికల్ అడ్వాంటేజ్ దక్కినప్పటికీ.. ఆ తర్వాత సాగుతున్న పరిణామాలు ఆ పైచేయిని చేజేతులా పోగొట్టుకునే దిశగా సాగుతున్నాయి. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి చేసినట్లుగా వచ్చిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ చాలా తెలివిగా దళిత ఆత్మగౌరవ పోరాటంగా మలిచింది. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత నేతను అవమానించారంటూ అధికార పక్షం సంధించిన అస్త్రం బీఆర్ఎస్‌ను పూర్తిగా ఆత్మరక్షణలోకి నెట్టింది. అసెంబ్లీలో 22 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్, సభలో ఆమోదించిన తీర్మానాలు, ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వైపు దండోరా మోగిస్తూ సాగిన నిరసనలతో రాజకీయంగా రావాల్సినంత మైలేజ్ కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది. అసెంబ్లీ గేట్ల వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రవర్తించిన తీరు, చొక్కాలు విప్పి చేసిన ఆందోళనలు ప్రజల్లో ఆ పార్టీకి తీవ్రమైన సెల్ఫ్ గోల్‌గా మారాయి. ఇక్కడితో ఆగి ఉంటే.. నైతికంగా, రాజకీయంగా కాంగ్రెస్ సంపూర్ణ విజయం సాధించి ఉండేది. కానీ, అసలు సమస్య ఇక్కడే మొదలైంది. వచ్చిన రాజకీయ పైచేయిని కాపాడుకోవాల్సింది పోయి.. వ్యవహారాన్ని సాగదీసి తెగేదాకా లాగడమే కాంగ్రెస్ వ్యూహకర్తల అతిపెద్ద వైఫల్యంగా కనిపిస్తోంది. సాధారణంగా సభా ప్రాంగణంలో జరిగే నిరసనలు, వాగ్వాదాలను రాజకీయంగా ఎదుర్కోవాలి లేదా ప్రివిలేజ్ కమిటీలు, చైర్మన్, స్పీకర్ విచారణల పరిధిలో క్రమశిక్షణా చర్యలతో ముగించాలి. కానీ ఏకంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయించి, ఇద్దరు ఎమ్మెల్సీలను తెల్లవారుజామునే అరెస్ట్ చేయించడం.. కేటీఆర్, హరీశ్‌రావు సహా ముఖ్య నేతలపై , పోలీసులతో ఫిర్యాదులు చేయించి కేసులు బనాయించడం ద్వారా వ్యవహారం అతి రాజకీయ పగ గా మారిపోయింది. ఒక దశ దాటిన తర్వాత చట్టపరమైన అతి దూకుడు ఎప్పుడూ ఎదురుదెబ్బే కొడుతుంది. అసెంబ్లీ ముట్టడి వెనుక పెద్ద కుట్ర ఉందని, పోలీసులను ఉద్దేశపూర్వకంగా కాలర్‌లు పట్టుకుని తోసేశారని కేసులు నమోదు చేసి కోర్టులు, రిమాండ్లు అంటూ ముందుకు వెళ్లడం వల్ల.. సహజంగానే ప్రజాక్షేత్రంలో బాధితులెవరో, వేధిస్తున్నదెవరో అనే సరిహద్దులు చెదిరిపోతాయి. రాజకీయాల్లో ప్రత్యర్థి తప్పు చేసినప్పుడు ఆ తప్పును ఎత్తిచూపి ప్రజా క్షేత్రంలో దోషిగా నిలబెట్టడం వరకే పరిమితం కావాలి.

## కొత్తపేట డివిజన్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్



ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్ లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపేట డివిజన్ బిజెపి కార్యాలయం వద్ద డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బిజెపి నాయకులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తి జాతీయ సమైక్యత భారతదేశంపై వారికున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆయన చిత్రపటం ముందు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రజాసేవ జాతీయ ప్రగతి కోసం నరేంద్ర మోడీ అందిస్తున్న సేవలు వారు కొనియాడారు. దేశం కోసం ధర్మం కోసం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ భారతదేశాన్ని మరింత బలమైన దేశంగా తీర్చిదిద్దేందుకు నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి నాయకులు,పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయం లో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**ఉప్పల్,సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి** :ఇందిరానగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఈరోజు ఆలయ కమిటీ సభ్యులు బాలయ్య పద్మ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు అన్నదాన కార్యక్రమం లో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ దేవాలయ ఆలయ కమిటీ సభ్యులతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, సేవా కార్యక్రమాలతో వినాయక చవితి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి.

## తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ దే

గిరిజన సంక్షేమానికి కేసీఆర్ హయాంలో ప్రత్యేక ప్రాధాన్యం

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**బషీరాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** బషీరాబాద్ గిరిజన సంక్షేమం, తండాల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలంలోని పర్శా నాయక్ తండా, తౌర్యా నాయక్ తండాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తండా గ్రామ నాయకులు మాట్లాడుతూ.. గతంలో రోడ్డు సౌకర్యం సరిగా లేని తమ ప్రాంతాలకు పైలెట్ రోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రోడ్లు వేయించారని తెలిపారు. తమ ప్రాంత సమస్యలను పరిష్కరించేందుకు ఆయన చొరవ చూపారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం ద్వారా గిరిజన ప్రాంతాలకు పరిపాలనా గుర్తింపు, అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు, నాయకులు వచ్చినప్పటికీ గిరిజన ప్రాంతాలపై ఈ స్థాయిలో దృష్టి సారించలేదని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) శివకుమార్ ,వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళల ఇంటి వద్దకే వెళ్లి శ్రీమంతం చేసిన కంజర్ల విజయలక్ష్మి



యాలాల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి యాలల్ మండలం బాగాయిపల్లి మరియు రాఘపూర్ గ్రామాల్లో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు.యాలల్ మండలంలోని ఆయా గ్రామాల్లో గర్భిణీ మహిళల ఇళ్లకు స్వయంగా వెళ్లిన కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంజర్ల విజయలక్ష్మి గారు, వారిని ఆప్యాయంగా పలకరించి శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి ఆశీర్వదించారు.
గర్భిణీ మహిళలకు కుటుంబ సభ్యుల మాదిరిగా అండగా నిలిచి, తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విజయలక్ష్మి గారు తెలిపారు.
"ప్రతి తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలి...
ప్రతి బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలి...
మహిళల సంతోషమే మా ఫౌండేషన్ లక్ష్యం." అని ఆమె పేర్కొన్నారు.
ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను గ్రామ గ్రామాన, గడప గడపకు కొనసాగిస్తామని కంజర్ల విజయలక్ష్మి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మాజీ జిల్లా కో ఆప్షన్ అధ్యక్షుడు అక్బర్ బాబా,,సంగం పాండు,బి.రమేష్ అమ్రెష్, అన్వర్, రాఘపూర్ మాజీ సర్పంచ్ అంజిలప్ప,ఉప సర్పంచ్ శ్రీనివాస్, నర్సింలు రాంచందర్ అంజలమ్మ తదితరులు పాల్గొనారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్







**బషీరాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేశామని బషీరాబాద్ ఎస్ఐ విఠల్ తెలిపినవివరాలప్రకారం వీర్ శెట్టిపల్లి వాగు నుండి నవల్గా గ్రామానికీ అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఈసుక తరలిస్తున్న రెండూ ట్రాక్టర్లు 1) బిఆర్ నెంబర్ టీఎస్34ఎ9307 డ్రైవర్, పి పరశురాం తండ్రి నరసప్పగ్రామం: వీరిశెట్టిపల్లి, తాండూర్ మండలం 2) ట్రాక్టర్ నెంబర్ బిఆర్ నెంబర్ : టీజీ 34 9508 డ్రైవర్ శ్రీశైలం తండ్రి నరసయ్య అగ్గనూరు విలేజ్ యలాల్ మండల్ గాలా వాటిని కాశీంపూర్ గేట్ వద్ద స్వాదిన పర్చుకోని పోలీస్ స్టేషన్ తారలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ విఠల్ తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్ష

పరిగి నియోజకవర్గంలో 73,487 నోటీసుల జారీ.. 72,841 నోటీసుల అందజేత



**పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** పరిగి నియోజకవర్గంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గురువారం ఈఆర్ఓ/ఆర్డీఓ యం వాసుచంద్ర ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నోటీసుల జారీ, అందజేత, విచారణల పురోగతిపై సమీక్షించారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 73,487 నోటీసులు జారీ చేయగా, 72,841 నోటీసులు సంబంధిత వ్యక్తులకు అందజేశారు. మరో 646 నోటీసులు అందజేయాల్సి ఉంది. ఇప్పటివరకు 45,199 నోటీసులపై విచారణలు పూర్తయ్యాయి. నోటీసుల అందజేత, విచారణ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.
నియోజకవర్గంలోని మొత్తం 305 పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రక్రియ కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సవరణ ప్రక్రియలో తమ సూచనలు, అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఏఇఆర్ఓలు, తహసీల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, పరిగి మున్సిపల్ కమీషనర్ మల్లేష్ తోపాటు ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు పాలన అధికారం ఇచ్చింది కేసీఆర్

ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు

కేసీఆర్ చిత్రపటానికి అభిషేకం చేసిన గిరిజనులు, -తాండూరు మాజీ పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :-** మారుమూల గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు పాలన అధికారం కట్టబెట్టిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి గుర్తు చేశారు.గురువారం రోజు తాండూరు మండలం సంగ్రెడ్డి పల్లి తండాలో స్థానిక యువ నాయకుడు రాథోడ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి స్వయం పాలనను అది అందించారని చెప్పారు.గిరిజనుల హక్కులు కాపాడటం , ఆత్మగౌరవంతో కూడిన పాలన అందించాలనే ఆలోచనతో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంది" అని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం ద్వారా గిరిజనులకు స్థానిక పాలనలో భాగస్వామ్యం కల్పించినట్లు పేర్కొన్నారు. గిరిజనులకు ఉన్న రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి గిరిజన యువతకు విద్య, ఉద్యోగాల్లో అవకాశాలను పెంచే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయం అన్నారు. 2022 సెప్టెంబర్ 30న దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పైలెట్ రోహిత్ రెడ్డి తెలిపారు. మా తండాలో మా పాలన అనే గిరిజనుల ఆకాంక్షకు గత పది ఏళ్ల క్రితమే తండాలు, గూడెంలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు అమృత్ రెడ్డి,రామలింగారెడ్డి, జిన్గూర్తి సర్పంచు శరన్, తండావాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకల్లో రెపరెపలాడిన జాతీయ పతాకం

కొత్తపల్లిలో ఘనంగా తెలంగాణ దినోత్సవ వేడుకలు స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింహులు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 18 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ తెలంగాణ దినోత్సవ పరిపాలన సందర్భంగా కొత్తపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,వార్డు సభ్యులు,కటికే యాదిలాల్,జోగు కృష్ణయ్య,జంబుల అనంతయ్య,జోగు శ్రీనివాస్,వివో నర్సింలు,జంబుల రఘు,విష్ణు,దుబాయ్ శీను,ఆశ వర్కర్ కమలమ్మ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులు తనిఖీలు ఎక్కడ..?

పంచాయతీ అభివృద్ధి పనుల బిల్లులు ఇష్టానుసారంగా చెల్లిస్తున్నారా..?

గ్రామ పాలకవర్గం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించరా..?

గాడి తప్పుతున్న వివిధ శాఖల పనులు






**బషీరాబాద్, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:**బషీరాబాద్ మండలంలోని గ్రామాల్లో పంచాయతీ అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనులు పూర్తయ్యాయా..? పనుల నాణ్యత ఎలా ఉంది..? నిబంధనల ప్రకారం పనులు జరిగాయా..? అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల ఇష్టానుసారంగా బిల్లులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. గ్రామాల్లో చేపడుతున్న పంచాయతీ అభివృద్ధి పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉన్నప్పటికీ వారి పర్యటనలు కనిపించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.అధికారులు గ్రామాలను సందర్శించకపోవడంతో పలు శాఖల పనితీరు కుంటుపడుతోందని ప్రజలు
ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పడి కేసిన పారిశుధ్యం**

రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీరు తదితర అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. పనులు నాణ్యతతో జరుగుతున్నాయా లేదా, చేసిన పనులకు అనుగుణంగానే బిల్లులు మంజూరు చేస్తున్నారా అనే విషయాలపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాలలో పలు అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేసి గ్రామపంచాయతీలలో ఎంబి రికార్డులను సరిచూసి బిల్లులు విడుదల చేయాలని గ్రామంలో గ్రామస్తులు కోరుతున్నారు. కొన్ని గ్రామాలలో ఇష్టానుసారంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మరోవైపు గ్రామాల్లో పలు శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తేనే గ్రామాల్లోని వాస్తవ సమస్యలు వెలుగులోకి వస్తాయని ప్రజలు పేర్కొంటున్నారు.ఇకనైనా మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సంగాయిపల్లి తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..

తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే..

గిరిజన రిజర్వేషన్ల పెంపు కేసీఆర్ చారిత్రాత్మక నిర్ణయం: పైలెట్ రోహిత్ రెడ్డి



**యాలాల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** గిరిజనుల సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషికి గుర్తుగా యాలాల మండలంలోని సంగాయిపల్లి తండా వాసులు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పైలెట్ రోహిత్ రెడ్డి గారు తండావాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి గారు మాట్లాడుతూ, గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్ గారిదే అని అన్నారు. 2022 సెప్టెంబర్ 17న గిరిజనుల రిజర్వేషన్ల పెంపుపై కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గుర్తు చేశారు.తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవని అన్నారు.గిరిజన విద్యార్థుల కోసం గురుకులాల ఏర్పాటు, విద్యా--ఉద్యోగ అవకాశాల కల్పన, గిరిజనుల భూములకు సంబంధించిన 37,779.79 ఎకరాల అంశం, రాష్ట్రంలో 183 గిరిజన గురుకులాల ఏర్పాటు, గిరిజనుల కోసం ఇళ్ల నిర్మాణం, పలు సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు.గిరిజనుల అభ్యున్నతి కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన ఆయన, ఈ సందర్భంగా కేసీఆర్‌ను గిరిజన బాంధవుడు గా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సిద్రాల శ్రీనివాస్, రమేష్, రామచంద్రా రెడ్డి, విక్రాంత్, నారాయణ, సుక్యా నాయక్, తార్య నాయక్, గణేష్, తండావాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణకు నిజమైన స్వతంత్రం సెప్టెంబర్ 17నే

కేసీఆర్ పాలనలో గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలు

డా. మెతుకు ఆనంద్





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి):** తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో ఉన్న బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకంతో పాటు పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ ఆవిష్కరించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా. మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణకు నిజమైన స్వాతంత్రం వచ్చిన రోజని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో గిరిజనుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత గత కేసీఆర్ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. గిరిజనుల కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు గుర్తుగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించామని ఆనంద్ అన్నారు. అదే సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఆయన విమర్శలు చేశారు. "కేసీఆర్ పాలనకు అభివృద్ధి గుర్తు కాగా, కాంగ్రెస్ పాలనకు ప్రజల ప్రశ్నలే అద్దం" అని వ్యాఖ్యానించారు.

# కేసులకు భయపడం రైతుల కోసం పోరాటం ఆపం

- మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** రైతులకు ఎరువులు సక్రమంగా అందించాలని ప్రశ్నించినందుకు తమపై కేసులు నమోదు చేసినా ప్రజా సమస్యలపై పోరాటం ఆగదని మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ అన్నారు. ధారూర్ మండల కేంద్రంలో ఎరువుల కొరతపై నిరసన తెలిపిన ఘటనకు సంబంధించి నమోదైన కేసు విచారణలో భాగంగా గురువారం డా. మెతుకు ఆనంద్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు వికారాబాద్ పట్టణంలోని కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యత అన్నారు. కేసులకు భయపడి ప్రజా సమస్యలను ప్రశ్నించడం మానేది లేదని స్పష్టం చేశారు. రైతులకు ఎరువులు సక్రమంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో డా. మెతుకు ఆనంద్ ఎ1గా ఉండగా, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాములు, అంజయ్య, గోవిందరాజ్ గౌడ్, చిన్నయ్య గౌడ్, పోటరి చెన్నయ్య, లక్ష్మయ్య, అబ్దుల్ ఆఫీస్, దేవేందర్ నాయక్, బాల్ రాజ్, మహేష్ కుమార్, మహేష్‌లు ఎ2 నుంచి ఎ15 వరకు నిందితులుగా ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. "కేసులు పెట్టినా ప్రజల పక్షాన నిలబడటం ఆపం. రైతుల సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటాం" అని డా. మెతుకు ఆనంద్ పేర్కొన్నారు.

# సృష్టికి మూలం విశ్వకర్మ

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు
భక్తిశ్రద్ధలతో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం



**మొయినాబాద్ : సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మొయినాబాద్ శివాలయ పరిధిలోని ఆవరణలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే సంఘ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మండల నాయకులు, విశ్వకర్మ సమాజ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యజ్ఞవేదిక వద్ద పూజారులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, సభాధ్యక్షులు నరసింహ చారి ఆధ్వర్యంలో యజ్ఞ మహోత్సవం కొనసాగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందూ ధర్మంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడిని దేవశిల్పిగా, విశ్వకర్మాచార్యుడిగా, ప్రపంచ రూపకర్తగా ఆరాధిస్తారని తెలిపారు. సమస్త సృష్టికి మూలకర్తగా విశ్వకర్మ భగవానుడిని భావిస్తారని, దేవతలకు దివ్యాసనాలు, రథాలు, మహల్‌లు నిర్మించినట్లు పురాణాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడిని ఇష్టదైవంగా కొలుస్తూ ప్రతి సంవత్సరం యజ్ఞాలు, పూజలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.సమాజం ఐక్యతతో ఏకతాటిపై నడిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, భవిష్యత్ తరాలకు ఐక్యతతో ఆదర్శంగా నిలవాలని వారు అన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మండల నాయకులు, సమాజ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ




**మొయినాబాద్ :సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మొయినాబాద్ పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ జాకిర్ అహ్మద్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన రోజుగా నిలిచిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి లభించి, తెలంగాణ భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రజా పాలన లక్ష్యమని అన్నారు. ప్రతి వర్గానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు సమానంగా అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన దిశగా తెలంగాణ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

# దండేపల్లిలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**దండేపల్లి :** మండల కేంద్రంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్స వాన్ని పురస్కరించుకుని గురువారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, నారికేళ సమర్పణ అనంతరం సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. భక్తులకు, గ్రామస్థులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వేమునూరి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు నూతన శ్రీకాంత్‌చారి, గౌరవ సలహాదారు దర్శనాల గంగారం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండి రవి, నాయకులు మోదం పురం వెంకటేష్, మేడారం లక్ష్మీకాంతం, వేమనూరి లచ్చన్నచారి, కట్ట శ్రీధర్, వేమునూరి సత్యనారాయణచారి,

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణారెడ్డి



**యాలాల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** జపాన్ టీచర్ ఎక్స్పోజర్ విజిట్ కు వెళ్లి విజయవంతంగా స్వదేశానికి వచ్చిన అనంతరం ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఎంఈఓ శాంతప్పతో కలిసి మర్యాదపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని గురువారం కలిశారు. ఈ సందర్భంగా జపాన్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని విద్యావ్యవస్థ పై ఆచరణను అడిగి తెలుసుకున్నారు. అక్కడి పాఠశాల నిర్వహణతో పాటు బోధన విధానాల విషయాలను కృష్ణారెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి కూలం కుశంగా వివరించారు. జపాన్ విద్యా విధానంపై అవగాహన కోసం వెళ్లి విజయవంతంగా తిరిగి రావడం ఆనందంగా ఉందని అక్కడి విద్యా విధానాన్ని ఇక్కడ ఏ విధంగా అమలు చేయాలో సలహాలు సూచనలు తప్పకుండా తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన మీకు తాండూరు నియోజకవర్గ తరపున అభినందనలు తెలుపుతున్నామని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 17.(ప్రజా జ్యోతి):** విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ విశ్వకర్మ పంచదాయిల సేవా సంఘం, హస్మత్‌పేట్ మరియు విశ్వకర్మ వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ గార్డెన్స్‌లో నిర్వహించిన వేడుకల్లో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, బాలానగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్ర చారి పాల్గొన్నారు.అదేవిధంగా భవానీనగర్‌లోని శ్రీ విశ్వకర్మ కళాభవన్‌లో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ సమాజం ఐక్యత, అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. సమాజ సభ్యులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమాల్లో శ్రీశైలం చారి, పండరి చారి, రామాచారి, ప్రసాద్ చారి, రామలింగాచారి, రమేష్, సాయి అన్న చారి, రమేష్ చారి, కాళిదాస్ చారి తదితర సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు, సమాజ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# “ఆశీర్వాద్ కా దియా” (ఆశీర్వాద దీపం)

ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు
ఉప్పల్ రామాలయంలో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**ఉప్పల్ ,సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి** : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా.. మా ఉప్పల్ రామాలయం లో.. ‘ఆశీర్వాద్ కా దియా’ (ఆశీర్వాద దీపం) వెలిగించి, ఆయన ఆరోగ్యకరమైన, దీర్ఘాయుష్షుతో కూడిన, శక్తివంతమైన జీవితాన్ని కోరుకుంటూ మంగళకరమైన పుట్టినరోజుశుభాకాంక్షలుతెలియజేశాము .దేశసేవలో 25 సంవత్సరాలు గా ఆయన సాగించిన అంకితభావంతో కూడిన ప్రయాణానికి నమస్కరిస్తూ, ‘సేవా సంకల్ప్ అభియాన్’ ద్వారా దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు,ప్రజా సంక్షేమం పట్ల మన సంకల్పాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేద్దాం.ఈ కార్యక్రమం లో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నని ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ , సీనియర్ నాయకులు కాటేపల్లి రవీందర్ రెడ్డి,గడ్డం సాయికిరణ్, ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ డివిజన్ ఉపాధ్యక్షురాలు నామ అనిత డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్ ముదిరాజ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ కార్యదర్శి ప్రభా సీనియర్ నాయకులు ఫకీర్ నర్సిరెడ్డి సతీష్ చారి నరసింహారెడ్డి వెంకట్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**యాలాల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన నేపథ్యంలో రాష్ట్రంలో దీనికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని సర్పంచ్ రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని కోకట్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తో కలిసి జాతీయ జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, తెలంగాణ వ్యాప్తంగా అధికారికంగా ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలోనే అత్యంత కీలకమైందని బానిస పాలన నుంచి విముక్తి జరిగిందని అన్నారు. వేలాది మంది త్యాగాల ఫలితంగా నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొనడం జరిగింది

# తెలంగాణ పరిపాలన దినోత్సవ వేడుకల్లో రెపరెపలాడిన జాతీయ పతాకం

కొత్తపల్లిలో ఘనంగా తెలంగాణ దినోత్సవ వేడుకలు స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింహులు






**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 18** : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ తెలంగాణ దినోత్సవ పరిపాలన సందర్భంగా కొత్తపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,వార్డు సభ్యులు,కటికే యాదిలాల్,జోగు కృష్ణయ్య,జంబుల అనంతయ్య,జోగు శ్రీనివాస్,వివో నర్సింలు,జంబుల రఘు,విష్ణు,దుబాయ్ శీను,ఆశ వర్కర్ కమలమ్మ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల స్ఫూర్తితో ప్రజా పాలనకు పునరంకితం



**పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పరిగి మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజల త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సామాజిక సమానత్వం, పారదర్శక పాలన లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడం, ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరవేయడం, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడం ప్రజా పాలన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్, వైస్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, రవికుమార్, వారాల రవీందర్, ఇతర ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.